నేటిధాత్రి ®
నిష్పాక్షిక వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Saturday 13-04-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 12 Rs 6.00




# Is MAA is Your 'Jaghir' Of Your Grandfather?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Either you or mine •Why always chance to only Andhra actors?
- Why no opportunity for actors from Telangana?•Why again Manchu Vishnu as president?
- New story is telling as general body decision•When you announce yourself, then why the association present?
- How can it become unanimous without members consent?
- Is MAA association is private organisation to make general body unanimous?
- Since ten years no representation for Telangana actors•Why don't you give chance to Telangana actor as MAA president?
- What about the building assured three years back?•What is your qualification to extend for another five years?
- Still anti Telangana people dominating the MAA•Drive out Mohanbabu who gave statements against Telangana
- Mohanbabu membership shall be removed who said Hyderabad not belong to Telangana
- Manchu Vishnu shall be removed from the post with immediate effect.
- Memberships of Chiranjeevi family shall be removed from MAA•Is it Andhra Association or Telugu Film association?
- Even in Telangnastate how acceptable your domination?•How Vishnu become unanimous without elections?
- You are playing connivance with each other•MAA presidency shall be given to Telangana
- CVL like senior actor shall be made as President•It is the time for Telangana actors to unite each other
- They must play key role in MAA and have reasonable role in the association.

HYDERBAD,NETIDHATHRI: 'Movie Artists Association' (MAA) must play a role of big brother in solving the problems of actors. It is the primary responsibility of this association as the name given 'MAA' represents the mother. But when observe the activities of this association, we can definitely get doubt if it is Andhra association or Telugu move artists association? This




# Is MAA is Your 'Jaghir' Of Your Grandfather?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATHRI:

'Movie Artists Association' (MAA) must play a role of big brother in solving the problems of actors. It is the primary responsibility of this association as the name given 'MAA' represents the mother. But when observe the activities of this association, we can definitely get doubt if it is Andhra association or Telugu move artists association? This fact shall be known to the people around. The actors belong Telangana must get justice. Thirty years back in the year 1993 this Movie Artist Association (MAA) formed. Chiranjeevi became the first president for this association. Since then till now elections had been held 15 times for this association. Some of those elected as Presidents continued for two terms also. After Chirnajeevi, late Krishna became president for two terms. Likewise Muralimohan, Nagarujuna, Mohanbabu, Nagababu, Nagendraprasad, Shivajiraja, Naresh, Manchu Vishnu became the presidents. None among these presidents belong to Telangana. Let us console ourselves that only heroes have the chance to get elected as presidents. Then Nagababu, Shivaji raja are not heroes. Unfortunately Telangana actors till now didn't elected as even Vice Presidents. Ali like comedians became General Secretaries. Movie artist association belong to all actors in the film industry. Every time they have been electing either relatives or near and dears. Why such discrimination against Telangana artists? Now this association has 900 members. Among them actors from other states also present. So called elders extended their helping hand to Prakashraj like actors to become President. But they never gave a chance to any Telangana actor. They have no intention to bring forth the Telangana actors. Nothing more than this depravity we can observe. In this association total membership of Telangana actors till now not exceeded to 2%. Even this film industry is being continued in the state of Telangana, still the domination of Andhra actors has been continuing. Governments allocate lands of Telangana, producers make their films in this state and get concessions from the state government but they hesitate to give any chance to Telangana actors.

During the time of united Andhra Pradesh these circumstances used to prevail but after the formation of separate state also Telangana actors constantly subjected to discrimination. Only small number of Andhra actors continuing their authority on this association. Really speaking big heroes came here from Madras when they driven out by local Tamil personalities. It is very unfortunate that film makers give only preference to their local dialect, region and cast but they never bother about the region Telangana. Do they feel that MAA is 'jaghir' of their grandfathers? This is very surprising! It is said that the tenure of Manchu Vishnu who elected as MAA president in 2021 extended for another five years as per the unanimous decision of General Body. We can see nothing misery more than this. This is nothing but the foul play of those who called themselves as leaders. In this play along with Chiranjeevi family all other families have their own role. During United Andhrapradesh they cross swords against each other. After the formation of Telangana all have become united. Those who hugged each other like Dhrutarastra without any affection now became united and preventing the Telangana actors to enter into this association. All these families are against Telangana. They even extend support to Prakashraj like actors to become present of MAA but not intended to give support to Telangana actors. This is the historical fact and if we go into the history the nature of everybody gets revealed. Telangana has number of senior and young talented actors. They feel that just giving a small role is big enough for Telangana actors. With their authority, if any Telangana person makes a film, never hesitate to prevent such film to exhibit in Andhra theatres. If Telangana people do the same thing, what they can do? Chiranjeevi like actors know well how Telangana movement continued. Chiranjeevi also knows well what happened to film 'Arya-2' during Telangana movement.


Chiranjeevi who doesn't know the meaning of social Telangana launched 'Prajarajyam party' and tried to deceive the people of this region. People only enjoyed the steps and dances of Chiranjeevi in films and never accepted him as a leader. When a journalist asked question about 'What is social Telangana?', Chiranjeeve confused himself to give answer. That Chiranjeevi, in the year 2009 when Centre announced separate state, declared his support to united Andhrapradesh. He also resigned to his MLA post. Still now Telangana society is giving honour to him. His own constituency people defeated him in elections. Still he doesn't change his attitude. He not only disregarded the importance of Telangana struggle but also injustice caused to the people of this region. Even he betrayed this region; still Telangana people have been welcoming his films. Even then also he never change his mind set. His younger brother Pawan Kalyan once said, 'after the announcement of Telangana I didn't eat food for 11days'. Pawan Kalyan who expressed his dissatisfaction on the formation of Telangana now continues to speak inopportune manner. Telagana people are hearing his untimely speeches. Even now he has not changed his negative attitude against Telangana and being continued his support to Seemandhra. It has been surprising to hear his double toned voice, on the occasions of speaking in two regions. When he is in Andhra always speak about the injustice caused to that region and while in Telangana he continue to prise the separate state movement. This is nothing but his double standards and also exposes his lack of ideological base. Mohanbabu once said that Hyderabad never belongs to Telangana. On another occasion he said that the lands in Hyderabad belong to Nizam. All these expose his stupidity. When cine industry lies in the hands of such unscrupulous people, Telangana actors never get proper justice. Even in next hundred years we can't expect the representation of Telangana actors. The injustice caused to them continues forever. Now Mohanbabu played his backyard politics and became successful in extending the tenure of his son Manchu Vishnu for another five years as MAA president. Telangana actors never get proper representation under such crooked politics. Now gradually heroes from Telangana have been coming into limelight. It is the proper time for Andhra actors to change their attitude. Otherwise they have to face another cine movement!

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 13-04-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 13 రూ॥ 6.00




# ఉద్యోగులు ఓటర్లే క(కా)దా.!

## అభ్యర్థులు, ఉద్యోగుల ఓట్ల అభ్యర్థన తప్పా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## రూల్.నెం. 5..క్లాజ్ నెం.1(బి) ప్రకారం రాజకీయాలలో సభ్యులు కావొద్దు... కార్యాచరణలో భాగంగా కావొచ్చు. అని స్పష్టంగా వుంది.

- అభ్యర్థి ప్రచారానికి వస్తే వద్దనకూడదు.
- ప్రతి చోట ఉద్యోగుల కాలనీలున్నాయి.
- ప్రచారంలో భాగంగా అభ్యర్థి ఉద్యోగి ఇంటికి వెళ్లకూడదా?
- కాలనీలలో ప్రచారం చేయకూడదా?
- అభ్యర్థులు వచ్చి చేసే ప్రచారంలో ఉద్యోగులు ఎలా బాధ్యులౌతారు?
- నలుగురు ఉద్యోగులతో కలిసి మాట్లాడడం ఉల్లంఘనౌతుందా?
- అది ఉద్యోగులకు శిక్షగా మారుతుందా?
- కాలనీలలో ఉద్యోగులకు ప్రచారం చేయడం తప్పెలా అవుతుంది.
- అభ్యర్థితో ఉద్యోగులు కనిపించడం నేరమెలా అవుతుంది?
- టీచర్స్ ఎమ్మెల్సీలు ఎన్నికల ప్రచారంలో ఎవరిని ఓటడుగుతారు?
- అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు రాదా?
- పట్టభద్రుల ఎమ్మెల్సీలలో మెజారిటీ ఓట్లు ఉద్యోగులవే...అప్పుడు ప్రచారం జరగదా?
- ఉద్యోగులు బహిరంగ ప్రదేశాలలో ప్రచారం పాల్గొనొద్దు.
- ఉద్యోగులు పార్టీల జెండాలు పట్టుకుంటే తప్పు!
- నాలుగు గోడల మధ్య కూడా ఉద్యోగులు వుండే అవకాశం లేదా?
- ఎన్నికల సంఘం తొందరపాటు నిర్ణయం కాదా?
- ఉద్యోగుల జీవితాలను బలిచేయడం కాదా?
- ఉద్యోగ సంఘాలు ఏం చేస్తున్నట్లు?

## ఉద్యోగ సంఘాల మౌనంలో ఆంతర్యమేమిటి?

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఈసారి జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు ఒక కొత్త ప్రశ్నను ముందుకు తీసుకొచ్చాయి. ఈ మధ్య ప్రభుత్వ ఉద్యోగులు, అభ్యర్ది చేసే ప్రచారంలో వున్నారన్న కారణంగా కొంత మంది ఉద్యోగులపై వేటు పడిందన్న వార్తలు వచ్చాయి. అయితే ఇక్కడ ఎన్నికల వ్యవస్థ మీద అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతుతున్నాయి. ఎన్నికల నియమాలు అభ్యర్థులకు పూర్తి స్థాయిలో అవగాహన లేక జరుగుతున్నాయా? ఉద్యోగ సంఘాలకు కూడా వాటిపై సరైన పట్టు లేకపోవడం మూలంగా జరుగుతున్నాయా? నిజంగా ఉద్యోగులు తప్పు చేశారా? ప్రచారంలో పాలు పంచుకున్నట్లు రుజువైందా? అన్న విషయాలపై కూడా ఉద్యోగ సంఘాల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఎన్నికలు జరుగుతున్న వేళ ఉద్యోగులంతా ఎన్నికల సంఘం ఆదీనంలోకి వెళ్తారు. ఇంతవరకు బాగానే వుంది. అయితే ఉద్యోగులంతా ఓటర్లే కదా? వారికి కూడా ఓటు హక్కు వుంటుంది కదా? వారు కూడా వారి వారి పరిదిలో ఎవరు పోటీ చేస్తున్నారన్న సంగతి తెలుసుకోవాల్సిన అవసరం లేదా? ఎన్నికల సంఘం చెప్పే సూచనలు కేవలం సామాన్యులకేనా? ఉద్యోగులకు కాదా? ఎన్నికలు సమీపిస్తున్న సందర్భాలలో ప్రజలు ఎలా ఓటు వేయాలి. ఎవరికి వేయాలి. నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలి. ప్రలోభాలకు గురి కావొద్దు. అభ్యర్థులు ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తారు..హామీలు ఇస్తారు. వాటిని నమ్మొద్దు. అంటూ సమాజంలో అనేక ప్రజా సంఘాలతో, కాలేజీలలో, యూనివర్సిటీల లో కూడా సదస్సులు ఏర్పాటు చేసి మరీ వివరిస్తుం టారు. ప్రజలను చైతన్యం చేస్తుంటారు. వివిధ ప్రచార సాధనాల

14లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 13-04-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 13 రూ॥ 6.00



## అన్ని స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులు ఫైనల్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. మిగతా 6 స్థానాలను ఓసీలకు కేటాయించారు. మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని మహిళా అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకు కేటాయించారు.

### మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ఇదే

1. ఖమ్మం – నామా నాగేశ్వర్ రావు(ఓసీ)
2. మహబూబాబాద్ (ఎస్టీ )– మాలోత్ కవిత
3. కరీంనగర్ – బోయినిపల్లి వినోద్ కుమార్ (ఓసీ)
4. పెద్దపల్లి(ఎస్సీ ) – కొప్పుల ఈశ్వర్
5. మహబూబ్ నగర్ –మన్నె శ్రీనివాస్ రెడ్డి (ఓసీ)
6. చేవెళ్ల –– కాసాని జ్ఞానేశ్వర్ (బీసీ)
7. వరంగల్ (ఎస్సీ) –– డాక్టర్ మారెపెల్లి సుధీర్ కుమార్
8. నిజామాబాద్ – బాజి రెడ్డి గోవర్ధన్ (బీసీ)
9. జహీరాబాద్ – గాలి అనిల్ కుమార్ (బీసీ)
10. ఆదిలాబాద్(ఎస్టీ ) – ఆత్రం సక్కు ( ఆదివాసీ)
11. మల్కాజ్ గిరి – రాగిడి లక్ష్మా రెడ్డి (ఓసీ)
12. మెదక్ – పీ వెంకట్రామి రెడ్డి (ఓసీ)
13. నాగర్ కర్నూల్ (ఎస్సీ )– ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
14. సికింద్రాబాద్ – తీగుళ్ల పద్మారావు గౌడ్ ( బీసీ)
15. భువనగిరి – క్యామ మల్లేశ్ (బీసీ)
16. నల్గొండ – కంచర్ల కృష్ణారెడ్డి (ఓసీ)
17. హైదరాబాద్ – గడ్డం శ్రీనివాస్ యాదవ్ ( బీసీ)



# బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నది కేసీఆరే

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే
- ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్
- రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు
- రేవంత్ రెడ్డి మైక్ వీరుడు.. కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు
- పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్ మాత్రమే
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్






రంగారెడ్డి ,నేటిధాత్రి:
శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు.. ఎందుకంటే రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు.. పిరమైన ప్రధాని అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..? మన ఐదు మండలాలను గుంజుకు న్నందుకా..? భద్రాద్రి రామున్ని పట్టించుకోనందుకా..? కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనందుకా..? పాలమూరు --

7 లో





- రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.
- రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు.. పని లేదు..
- ప్రజలకు కాంగ్రెస్ మీద కోపం వచ్చింది.
- సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ.
- పదేళ్లలో బిజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా?
- సిద్దిపేట కు అన్యాయం జరిగితే... అక్కసు వెళ్ళగట్టితే ఉరుకుందామా...
- సిద్దిపేట ప్రజలుగ చీము నెత్తురు ఉన్నోళ్ళం మళ్ళీ కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి మోస పోదామా...

# గులాబీ జెండాకు ప్రాణం పోసింది సిద్దిపేట

- సిద్దిపేట అభివృద్ధి పై కాంగ్రెస్,బీజేపీ పార్టీ లు రెండు అక్కసు వెళ్ళబుచ్చారు....
- సిద్దిపేట అంటే ప్రత్యేకత... గౌరవం ఉంది.... ఆ ప్రత్యేకతను మరో సారి చాటుకుందాం....

7 లో




## గిట్టుబాటు ధరలు ఏవీ

- సీఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు
- జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్.నేటిధాత్రి:
పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం

7 లో

## మాదిగలకు ద్రోహం

- మాదిగలను విస్మరించిన కాంగ్రెస్
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాదిగలు ఎందుకు ప్రాతినిధ్యం వహించటం లేదు : మందకృష్ణ మాదిగ



హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ మాదిగలను అణగదొక్కుతున్నదని కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాదిగలు ఎందుకు ప్రాతినిధ్యం వహించటం లేదని ప్రశ్నించారు. మోత్కుపల్లి నరసింహులుకు ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భవనం ప్రారంభోత్సవానికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎందుకు ఆహ్వానించలేదని సూటిగా ప్రశ్నించారు. ఈ మూడింటికి కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ముస్లిం ఉన్నాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింగా కనీసం మంత్రి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 10 ఏండ్లు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటాడన్న షబ్బీర్ అలీకి స్టాం÷–రగ్ కౌంటర్ ఇచ్చారు. ఒక ముస్లిం అయ్యుండి మంత్రివర్గంలో నలుగురు రెడ్లకు అవకాశం ఇచ్చి ఒక ముస్లింకి అవకాశం ఇవ్వకపోతే అడిగేది పోయి ఇలా మాట్లాడటం ఏమిటన్నారు. షబ్బీర్ అలీ నువ్వు ప్రభుత్వ సలహాదారుడివి సలహాలు ఇవ్వు, పొగడకు అని సూచించారు.



7 లో

## డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా

- ఆరూరిని ఆదరించి అందలం ఎక్కించా
- ఘాటు విమర్శలు చేసిన కడియం

## గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ప్రత్యక్షం..

### ఆరోగ్య శాఖ అధికారులపై ఆగ్రహం

మహబూబాబాద్,నేటిధాత్రి:
రోగులకు ఎక్కించే గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ప్రత్యక్షమైంది. దీంతో రోగి కుటుంబ సభ్యులు ఆరోగ్య శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెలుగు చూసింది.దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన నరకుటి సునీత అనే మహిళ తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో ఆమె దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. డాక్టర్ అందుబాటులో లేరని చెప్పి, అక్కడున్న సిబ్బంది ఓ రెండు గ్లూకోజ్ బాటిల్స్‌ను రోగికి అందజేశారు. ఇంటికి వెళ్లి గ్లూకోజ్ ఎక్కించు కోవాలని ఆమెకు సూచించారు. బాధితురాలు ఇంటికి చేరుకుని, గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించింది. ఒక గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ఉ ండడాన్ని ఆర్ఎంపీ డాక్టర్ గమనించి, ఆమెకు సూచించాడు. దీంతో షాక్‌కు గురైన బాధితురాలి కుటుంబ సభ్యులు ఆరోగ్య శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి ఆరోగ్య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
13-04-2024 శనివారం

## మల్లికార్జున గుప్తని పరామర్శించిన ఎమ్మెల్యే



**కాప్రా, నేటిధాత్రి :**
అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డి ఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్‌కి చెందిన మల్లికార్జున గుప్త ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుట్టల మొరం మాయం మాఫియాపై చర్యలు తీసుకోవాలి



**వనపర్తి, నేటిదాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో గుట్టలు మబ్బుగుట్ట దగ్గర గుట్టలను మొత్తం తవ్వి దాదాపున్. 1000 నుండి 1500 టిప్పర్ల వరకు మొరం తీసుకువెళ్లిన మాఫియా పై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ సెల్ నెంబర్ 9490094 100 తెలిపారు వనపర్తిలో గుట్టలు కట్టెలు ఇసుక ఈ మూడు మాఫియాలు కలిసి వనపర్తిని వినాశనానికి దారితీ స్తుందని అదేవిధంగా అడవి మాయమై పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై ఫోన్లో వనపర్తి తహసి ల్దార్ యాదగిరి గారికి సమాచారం ఇస్తే నాకు తెలియదని నాలుగో తరగతి ఉ ద్యోగులకు అప్పగించామని మైనింగ్ శాఖ అధికారులను అడగాలని అన్నారని ఆయన తెలిపారు పీర్లగుట్ట వెనక 974 సర్వే నెంబర్లు దాదాపు వెయ్యి నుండి 1500 టిప్పర్ల వరకు గుట్ట ను తవ్వి మొరం మాయమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు 471 లో సర్వే నెంబర్లు దగ్గర ప్లాట్లు ఇచ్చారు కదా అని తహసిల్దార్ గారిని అడిగితే ఈ విషయం కూడా నాకు తెలియదని మైనింగ్ వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు అని తెలిపా రు అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుట్టలను పీర్లగుట్ట మబ్బుగుట్ట ప్రాంతాలను సందర్శించామని ఆయన పేర్కొన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ మైనింగ్ శాఖ అధికారులు గుట్టలు అన్యక్రాంతం కాకుండా తనిఖీ చేసి బాధ్యులైన మాఫియా పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ నాయకులు గోపాలకృష్ణ శివ రమేష్ అరవింద్ తదితరులు ఉన్నారు

# బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలికి అవమానం

- బ్యానర్లపై ఫోటో పెట్టకుండా అవమానపరిచిన స్థానిక నాయకులు
- స్థానిక నాయకుల తీరుపై గుస్సా
- సమావేశంలో పాల్గొన కుండానే తిరిగి వెళ్లిపోయిన బాలత్రిపుర సుందరి
- సమావేశానికి కార్యకర్తలను తరలించడంలోనూ నిర్లక్ష్యం
- పెద్ద ఎత్తున పాలుపంచుకొనని పార్టీ నాయకులు, కార్యకర్తలు
- తూతూ మంత్రంగా సమావేశం నిర్వహణ
- ఎన్నికలవేళ స్థానిక నాయకుల తీరుపై పార్టీ అధిష్టానం ఆగ్రహం





**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరికి అవమానం జరిగింది. సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆమె తన ఫోటోలు బ్యానర్లలో కనిపించక పోవడంతో సమావేశంలో పాల్గొనకుండానే తిరిగి వెళ్ళిపోయింది. పార్టీ స్థానిక నాయకులు ఆమె ఫోటోలు బ్యానర్లలో ఉంచకపోవడంతో తీవ్ర మనస్థాపానికి లోనైనా బాలా త్రిపుర సుందరి వారి తీరును నిరసిస్తూ వారిపై గుస్సా వ్యక్తం సమావేశానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించే సమయంలో ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, జడ్చర్ల నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ బాలా త్రిపుర సుందరి సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు. ఈ సమావేశానికి సంబంధించి ఏర్పాటు చేసిన బ్యానర్ లో ఫోటో లేదని ఆమె వెనుతిరిగి వెళ్ళిపోయారు. జడ్చర్ల నియోజకవర్గంలో చివరి స్థానంలో ఉన్న బిజెపిని ఆమె భుజాలపై వేసుకొని బిజెపి అంటే ఏమిటో ఆమె నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి తెలియజేసి, ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ కోసం పని చేయించారు. నియోజకవర్గంలోని గ్రామాలలో ఆమె సొంత డబ్బులతో పార్టీ కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహింపజేశారు. ఈరోజు జడ్చర్ల నియోజకవర్గంలో బిజెపి ఈ స్థానానికి చేరుకుందంటే బాలా త్రిపుర సుందరినే కారణమని కొందరు కార్యకర్తలు బాహాటంగా. చెప్పుకుంటారు. బ్యానర్లో ఆమె ఫోటో వేయకుండా ఆమెను అవమానపరిచారని అందుకు అజయ్ ఘటిక ప్రబారి తాను ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడమే కారణమని భావిస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆయన తాను చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తున్నారని అందువల్లే బాలా త్రిపుర సుందరి లాంటి సౌమ్యురాలు మనసు నొప్పించుకునే పరిస్థితులు నెలకొన్నాయని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని ఆశించిన బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ అభిమానులు కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు సమాచారం. శాంత కుమార్ అభిమానులను ఈ విషయమై విచారించాగా, గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్న తాము శాంత కుమార్ అభిమానులమని, పార్టీ టికెట్ తమ నాయకుడికి రాకున్నా ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా నిలిచిన డీకే అరుణకు అండగా నిలిచి ఆమె గెలుపు కోసం కృషి చేయాలని తాము భావిస్తున్న తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం ఇదిలా ఉండగా పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలను తరలించడంలోనూ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలోనూ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు కొట్టొచ్చినట్లుగా తూతూ మంత్రంగా పార్టీ నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించి సమావేశం అయిందనిపించారు దానివల్ల పార్టీ ఎన్నికల ప్రచారానికి పార్టీ ఓటు బ్యాంక్ పెంపుకు ఎలాంటి ఉపయోగం చేకూరక పోవచ్చు. మహబూబ్ నగర్ జిల్లాలో గెలుపు దిశలో ఉన్న బీజేపీ పార్టీ నియోజకవర్గాలలోని బడా నాయకులను పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెడితే పార్టీకి ముప్పే అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎలాంటి ప్రయోజనాలు ఆశించకుండా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను దూరంగా ఉంచడం వల్ల అభ్యర్థి గెలుపు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. ఎన్నికలు మరో నెల రోజులు ఉన్నందున పార్టీ అధిష్టానం ఇప్పటికైనా స్థానిక నాయకులలో విభేదాలు తొలగించి వారు సమైక్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కార్యోన్ముఖులను చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## జోరుగా ఇసుక దందా

- అక్రమ ఇసుక డంపు
- కన్నెత్తి చూడని అధికారులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు



**నిజాంపేట, నేటిధాత్రి:**
అక్రమ ఇసుక రవాణాకు ప్రభుత్వం కొరడా ఝులిపిస్తున్న క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా ఉంది అధికారులు అండను ఆసరాగా చేసుకొని అక్రమార్కులు నీటి వనరులను కొల్లగొడుతూ ఇసుక రవాణా చేపడుతున్నారు.
వివరాల్లోకి వెళితే నిజాంపేట మండలం కల్వకుంట, దుబ్బాక మండలం తాళ్లపల్లి గ్రామాలను ఆనుకుని ఇసుక ఉంది అక్రమ సంపదనే ధ్యేయంగా అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు పేరును వాడుకుంటూ కల్వకుంట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో జెసిబిల సహాయంతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు.
స్థానికంగా దొరికే ఇసుకను ఏలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు మరోవైపు పెద్ద ఎత్తున ఇసుక నిల్వలు చేసి యదేచ్ఛగా సందర్భాన్ని బట్టి ఇసుక తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా ఇసుక రవాణా పై స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ వివరణ అడగగా ఇసుక రవాణాకు ఇలాంటి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన, ఇసుక నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకొని ఇసుక డంపును సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

-ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి కిరణ్ కుమార్



**నెక్కొండ, నేటిధాత్రి:**
వేసవికాలం వచ్చిందంటే దొంగతనాలతో పల్లెలు పడలెత్తిపోతుంటాయి. ఈ వేసవి కాలంలో మాత్రం నెక్కొండ మండలంలో భారీ ఎత్తున చోరీ జరగడం మండల వ్యాప్తంగా ప్రజలను కంటిమీద కులుకు లేకుండా చేస్తుంది. వివరాల్లోకి వెళితే నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామానికి చెందిన తిప్పని ప్రమీల భర్త వీరభద్రయ్య ప్రతిరోజు జాతీయ ఉపాధి హామీ పనులకు వెళుతుంటారు అదేవిధంగా రోజువారీగా ఉపాధి హామీ పనులకు గురువారం రోజు కూడా పనులకు వెళ్లిన ప్రమీల భద్రయ్యలు తిరిగి ఇంటికి చేరుకోగానే ఒక సైడ్ తలుపు లేపి అనుమానాస్పదంగా కనిపించడంతో లబోదిబోమంటూ నెక్కొండ ఎస్సై మహేందర్ కు సమాచారం చేరవేశారు వెంటనే స్పందించిన ఎస్సై మహేందర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించగా బీరువాలోని ఆరు తులాల బంగారం 60 వేల రెండు వందల రూపాయల నగదు తో కలిపి మొత్తం మూడు లక్షల 200 రూపాయలు దొంగలించినట్టుగా ప్రమీల వీరభద్రయ్యలు ఎస్సై మహేందర్ కు తెలిపారు. ఇట్టి విషయంపై ప్రమీల వీరభద్రయ్యల నుంచి దరఖాస్తు స్వీకరించి కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టుగా ఎస్సై మహేందర్ తెలిపారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎసిపి కిరణ్ కుమార్..**
అప్పలరావుపేటలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటనను నర్సంపేట ఏసిపి పరిశీలించారు అనంతరం ఎసిపి మాట్లాడుతూ గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వేసవికాలం కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏసీపి కిరణ్ కుమార్ తోపాటు సిఐ చంద్రమోహన్ ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## సమస్యల పరిష్కారానికి శ్రమించే నాయకుడు పోరిక బలరాం నాయక్



**భద్రాచలం, నేటిధాత్రి:**
నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాజీ గ్రంథాలజీ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ భద్రాచలంలో సూపర్ బజార్ సెంటర్ నందు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇం టింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రజలతో మమేకమవుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికా రాన్ని చేపడితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న ఐదు న్యాయాలు, అందులో దేశ ప్రజలందరికీ ఉపయోగకరంగా పొం దుపరిచినటువంటి అంశాలను ప్రజల కు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం కారణము ప్రజలేనని, ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తుందని. కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మెండుగా ఉండి పార్లమెంట్ అభ్యర్థులుగా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్‌ని అఖండ మెజారిటీతో గెలిపించేందు కు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాం గ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూపా దేవి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## కష్ట సుఖాలు..?

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**

రారండోయ్ రారండి !!
ఎక్కడ లేని సవులతులు ఈడ...
అలసిన బతుకుల అంగడి గదరా..
మానవులంతా మట్టి బొమ్మలే
కులమతాలకు తావేలేదు...
బంధువులంటూ ఎవరూ లేరు
బాధిత బతుకని దిగులే లేదు....
కాలిన కుండ కంచుడె దిక్కు..
నీది నాదనె వాదనలెందుకు
గరిసెల వెలితని దిగులే లేదు
గాఢ నిద్రలకు నిలయమిది
అంబరమేగిన ఆగని
కోర్కెలనంతంజేసి..
అక్కునజేర్చే అమ్మను గదరా...
ఎక్కడ లేని ప్రశాంతతను ఇంపుగనిచ్చే
ఇంటిని గదరా..
అంతస్తులకై ఆరాటమెందుకు
ఆఖరికి నీది ఆరడుగులేరా...
రారండోయ్ రారండి....!!
జీవచ్ఛవంలా బతుకుడు దండగ....

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం





**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో ఉపాధి హామీ పనులు మొదలై జరుగుతూ ఉన్నాయి. ఈ క్రమంలో ఉపాధి హామీ పనిలో భాగంగా నాలుగు వారాలు మాస్టర్ లో అనేక అవకతవకలు జరిగాయని స్వయంగా వేతన దారులే ఈ అవినీతి బాగోతాన్ని బయటపెట్టారు. మరి ముఖ్యంగా నిరుపేదలకు చేతినిండా పని కల్పించి వారు నిశ్చింతగా జీవించేందుకు ఉద్దేశించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పని చేసిన వారికి దక్కాల్సిన ఉపాధి నిధులు పనికిరాని వారి పేరున జమవుతున్నాయని, ఎప్పుడు కూలికి వెళ్లని గృహిణిల పేరున వేలకు వేల రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో జమవుతున్నాయి. ఒకరు ఇద్దరు కాదు 50 మందికి పైగా పనులు చేయకుండానే ఉపాధి కూలీలుగా రికార్డులలో నమోదు అవుతుండగా బ్యాంక్ అకౌంట్ లో వేలకు వేల రూపాయలు జమవుతున్నాయి. పనికి రానికి వారికి ఎంతో కొంత డబ్బు ఇచ్చి మిగతా మొత్తాన్ని క్షేత్ర సహాయకుడు కాజేస్తున్నాడని వేతన దారులు ఆరోపిస్తున్నారు. జాబ్ కార్డు ఉండి కూడా సంవత్సరాల తరబడి పని లేక అధికారుల చుట్టూ తిరుగుతున్న అభాగ్యులు ఎందరో ఉన్న వారికి పని కల్పించడం లేదు బంధుత్వాన్ని, స్నేహాన్ని అడ్డుపెట్టుకొని కావలసిన వారికి, పనికి రానివారికి మాస్టర్లో హాజరు వేయడంతో పని చేసిన వారి శ్రమకు తగ్గ ఫలితంగా దక్కకుండా పోతుందని అలాగే ప్రస్తుతం క్షేత్ర సహాయకుడిగా పని చేస్తున్న వ్యక్తి గతంలో సస్పెండ్ అయిన మళ్లీ ఆయనకే అధికారులు ఆకాశం కల్పించడంతో పెట్రేగిపోతున్నాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్ర సహాయకుడిపై విచారణ చేపట్టి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వేతనదారులు కోరుతున్నారు.
ఇదిగో అవినీతి: ఉపాధి హామీ పనికి రాకున్నా ఉపాధి కూలీలుగా పని చేసినట్లుగ, హాజరు వేసిన జాబ్ కార్డుల వివరాలు 20091, 20124, 20189, 20191, 20195, 20234, 20292, 20611, 20613, 23233 మరియు ఇవే కాకుండా ఇంకా అనేక జాబ్ కార్డు లో ఉపాధి హామీ పని చేయకుండా కూడా డబ్బులు జమవుతున్నాయి.

# పేరు గొప్ప ఊరు దిబ్బ నానుడిలా... పాత్రికేయుల గుర్తింపు (ఆక్రిడేషన్) కార్డులు

- ఆక్రిడేషన్ అలంకార ప్రాయమే....
- పేరుకే (పనికిరాని)అక్రిడేషన్ కార్డులు
- సచివాలయంలో నో ఎంట్రీ... జర్నలిస్టులకు అవమానం
- పాత్రికేయులు చేస్తున్న సేవలు వారి ప్రాముఖ్యతను గుర్తించండి...
- ప్రభుత్వానికి ,అధికారులకు పాత్రికేయుల (జర్నలిస్టుల) విన్నపం.




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా అహర్నిశలు పనిచేస్తూ ప్రజల బాగుకోరే ప్రతి జర్నలిస్టులు ఉన్నత భావాలతో ప్రజలతో మమేకమై ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు, ప్రభుత్వ,రాజకీయ నాయకుల తప్పులను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా రాత్రనకా పగలనకా తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి వివిధ రాజకీయ,ప్రభుత్వాధికారుల ఒత్తిడులను తట్టుకొని ఎన్నో బాధలు పడుతూ కేవలం సమాజ శ్రేయస్సుకు జర్నలిస్టు కష్టపడతాడు అయినా ఫలితం మాత్రం శూన్యం, జీతాలు వుండవు వున్నా చాలా తక్కువ.

**"పేరు గొప్ప ఊరు దిబ్బ " అన్న నానుడి జర్నలిస్టులకు సరిగ్గా సరిపోతుంది..**
ప్రతి రాజకీయ నాయకునికి తను ప్రజలకు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు,వివిధ ప్రజా కార్యక్రమాలు ప్రజలకు చేరాలంటే జర్నలిస్టు కావాలి వివిధ ప్రజా సంక్షేమ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే జర్నలిస్టుల పాత్ర అమోఘం ,కొంతమంది నాయకులు,అధికారులు, అసాంఘీక కార్యకలాపాలు చేసేవారు డబ్బు వ్యామోహంతో అధికార దుర్వినియోగం చేస్తున్నారు వారి తప్పులను ఎత్తి చూపే ప్రయత్నం చేసినా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారి పేర్లను బయట పెట్టినా జర్నలిస్టులకు బెదిరింపులు దౌర్జన్యాలు, దాడులు తప్పవు.

**సరే అసలు విషయానికి వద్దాం...**
ప్రెస్ అంటే ఫోర్త్ ఎస్టేట్ అన్న విషయం అందరికి తెలిసిందే ముఖ్యమంత్రి,మంత్రులు,వివిధ విభాగాల ప్రజానాయకులు,వివిధ విభాగాల ప్రభుత్వాధికారులు, ప్రజల సంక్షేమానికి,అభివృద్ధికి,రక్షణకు,అత్యవసర పరిస్థితులలో చేపట్టే వివిధ రకాలైన ప్రజా సంక్షేమ పనులు వాటికి కేటాయించిన నిధులు దుర్వినియోగం కాకుండా,దుర్వినియోగం జరిగినా ప్రజలకు చేరవేసే బాధ్యత వివిధ పత్రికలు, ఛానల్లు వాటిలో పనిచేసే జర్నలిస్టులపై ఆధార పడివుంటుంది ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగినా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసే భాధ్యత పాత్రికేయులదే. ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు వారి విధులను ఎటువంటి ఆటంకం కలుగకుండా చేసుకోటానికి వీలుగా గుర్తింపు కార్డులను వివిధ పత్రికలలో ఛానళ్లలో పని చేసే వారికి ఆ సంస్థ యజమాన్యం గుర్తింపు కార్డు ఇస్తుంది.
ఈ కార్డును ఉపయోగిస్తూ వివిధ ప్రాంతాలలో వున్న ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి అక్కడ ప్రజలకు ఏమైనా నష్టం, ఇబ్బంది పెట్టే వార్తలను, ప్రజాధనం వృధా జరిగే (జరిగిన) వార్తలను, పత్రికలు, ఛానెళ్ల ద్వారా ప్రజలకు తెలియజేయడం పాత్రికేయుల భాధ్యత.
పాత్రికేయులకు గుర్తింపు కార్డు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం సచివాలయంలోకి జర్నలిస్టులను అనుమతించలేదు, వెళ్ళాలంటే క్యూలో నిలబడి పాస్ తీసుకుని నడచుకుంటూ లోపలికి వెళ్ళాలి అంటే పాత్రికేయులకు గత ప్రభుత్వం ఇచ్చిన విలువ ఏమిటో తెలిసిపోతుంది.
ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా జర్నలిస్టులను వారి ప్రాముఖ్యతను గుర్తిస్తూ తగు చర్యలు తీసుకొని క్రింది సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మనవి.

- జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలి
- ప్రతి జర్నలిస్టును వారి వారి వాహనములతో పాటు సచివాలయంలోకి వెంటనే అనుమతించేలా చర్యలు తీసుకోవాలి.
- కొన్ని సంవత్సరాలుగా ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీలు తప్ప అమలు శూన్యం ఈ విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి
- జర్నలిస్టులకు మెట్రో పాసులు ఇప్పించాలి.
- జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా ప్రైవేటు స్కూళ్ళలో చదువుకునే అవకాశం కల్పించాలి.
- అసెంబ్లీ పాసులు ఇవ్వాలి
- జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిని, దుర్భాషలాడే వారిని కఠినంగా శిక్షించాలి
- చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి పేపర్,ఛానల్ వారిని ప్రెస్ మీట్ కు అనుమతించాలి
- అత్యవసర ఆరోగ్య సేవలు,వివిధ ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ,ప్రైవేటు హాస్పిటల్స్‌లో అందేలా చూడాలి.
- దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి,ప్రమాద వశాత్తూ గాయపడ్డ వారికి ఆర్థిక సహాయం అందేలా చూడాలి
- ప్రతి జర్నలిస్టుకు ఆరోగ్య ,ప్రమాద,జీవిత భీమాలు ప్రభుత్వమే చేయించాలి.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

13-04-2024 శనివారం

## ప్రమాదాల నివారణకు ముళ్లలను తొలగించిన సీఐ, ఎస్సై

**శాయంపేట నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రం నుండి సింగారం రోడ్డుకు పోయే మార్గానికి ఇరువైపులా పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు బారిన పడుతున్నట్లు ప్రయాణికులకు ఇబ్బందికరం.ఈ మార్గం గుండా మూల మలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉండి దగ్గరగా వచ్చేంతవరకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి వేగం అదుపు చేయలేక పోవడం వల్ల వాహనదారులు మలుపులు గమనించకుండా వేగంగా వచ్చి తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలవుతున్నారు.. వాహనదారులు శాయంపేట నుండి కొత్తగట్టు సింగారం వైపు వెళ్లే రోడ్డు దారిలో ఇరువైపులా ముళ్లపొదలు ఉండి మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున వాటిని గుర్తించి సిఐ మరియు ఎస్ఐ జెసిబి సహాయంతో ముళ్ళపొదలను తొలగించారు.

## భయం వీడండి..పరీక్షలు రాయండి

### పిల్లల్లారా పరీక్షల వేళ భయమెందుకు

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో డాక్టర్ ప్రహసిత న్యూరో ఫిజీషియన్ డీఎంహెచ్ పి గారిచే పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది విద్యార్థి నులకు మానసిక ఆరోగ్య అవగాహన"పై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్ ద్వారా పరీక్ష ఒత్తిడి, దానికి గల కారణాలు మరియు పరీక్ష ఒత్తిడిని ఎలా అధిగమించాలి, పాజిటివ్ థింకింగ్,యోగా మరియు ధ్యానం వంటి జీవన శైలి మార్పులు. వంటి అంశాలపైవిద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిణి దేవి ఆర్ట్ వర్కర్ ప్రేమలత ఉపాధ్యా యినిలు శ్రీజ త్రివేణీ, శ్రీలత,శ్రీలత ,పాఠశాల హెచ్ ఎస్ జి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన పనులను తక్షణమే మొదలు పెట్టాలి

- అధికార పార్టీ నాయకులు కక్ష సాధింపు చర్యలు తీసుకోవద్దు.
- గ్రామాల అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే పనులు తెచ్చారు.
- జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్
- రోడ్డుపై నిరసన దీక్షా చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు.



**నర్సంపేట, నేటిధాత్రి :**
దుగ్గొండి మండలంలోని అన్ని గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో గత కేసీఆర్ ప్రభుత్వంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనేక రకాల నిధులను మంజూరు చేయించారని ముఖ్యంగా మారుమూల ప్రాంతాల నుండి అన్ని కేంద్రాలను రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు గాను బిటి రోడ్లను మాజూరి ఐనా పనులు వెంటనే మొదలుపెట్టాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ప్రభుత్వానికి కోరారు.గత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దేశాయపల్లె నుండి లక్ష్మి పురం నుండి 3 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు మంజూరి కాగా పనులకు బ్రేక్ పడింది.దీంతో ఆ రోడ్డు పనులు వెంటనే మొదలుపెట్టాలని డిమాండ్ చేస్తూ భారత్ రాష్ట్ర సమితి దుగ్గొండి మండల కమిటీ అధ్వర్యంలో మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు.ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది మండల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన నిధులు నిర్వీర్యం అవుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.గత ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసిన పనులకు టెండర్లు,అగ్రిమెంట్ లు పూర్తయ్యాయని వాటిని నేను పూర్తి చేస్తే ఎలా అని ఉద్దేశ్యంతో ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే పనులను నిలుపుదల చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ఇప్పటి దుగ్గొండి మండలంలో పంటలు ఎండిపోయాయని పేర్కొంటూ 10 సంవత్సరాలుగా సాగునీళ్ళ పట్ల మరిచిపోయిన రైతులు నేడు అదే సాగు నీటి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. డిబీఎం 38 మెయిన్ కెనాల్ నుండి కంటిన్యూగా నీళ్ళు వచ్చిన దాఖలు లేవని వివరించారు.గత ప్రభుత్వం 78 కోట్ల రూపాయల నిధులతో వ్యవసాయ పనిముట్లను తేగా అవి ఇంకా పూర్తి స్థాయిలో మనుగడలోకి రాలేదని గత ప్రభుత్వం పార్టీలకతీతంగా రైతులకు అందించారని పేర్కొన్నారు.ఇప్పటికైనా మండలంలోని మంజూరైన అన్ని పనులను నాణ్యత పరిమాణాలలో పూర్తి చేయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి,ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య,ఎంపిటిసి మామునూరి సుమన్,గుండెకారి రంగారావు,కందకొండ రవీందర్,కృష్ణకామిశెట్టి ప్రశాంత్, బి ఆర్ ఎస్ యూత్ నాయకుడు తిరుపతి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ మోర్చా ఇంచార్జ్ గా పాలకుర్తి తిరుపతి నియామకం

### బీజేపీ నాయకులకు నా ధన్యవాదాలు -పాలకుర్తి తిరుపతి

**పరకాల, నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల అసెంబ్లీ ఎస్టీ మోర్చా ఇంచార్జ్ గా శుక్రవారం రోజున పాలకుర్తి తిరుపతి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భారతీయత పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి పరకాల అసెంబ్లీ ఎస్టి మోర్చా ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర ఆధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మరియు ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజరాల ప్రేమేందర్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా,డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,డాక్టర్ సంతోష్ కుమార్,డాక్టర్ కాళి ప్రసాద్,కాచం గురు ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్,మార్త బిక్షపతిలకు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కొమ్మాలలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**వరంగల్/గీసుగొండ, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పరకాల ఎమ్మెల్యే. వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అటు వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కొమ్మాల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే రేవూరి తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బస్కే మని, బస్కే సాంబయ్య, కందుకూరి రమేష్, మామునూరి సుధాకర్, మామునూరి శ్రీనివాస్,తగరపు రాజు, తగరపు రఘు, మహేందర్, బస్తి సుధాకర్



తదితర 30 కుటుంబాలు చేరారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి, ఎంపీటీసీ గోపాల్, మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత,గ్రామ అధ్యక్షులు ఈర్ల ప్రవీణ్, యూత్ నాయకులు బస్కే సుధాకర్,రవి,ఎస్టి నాయకులు ఉండ్రాతి స్వామి, ఎడ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మహిళలు
- వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సమక్షంలో చేరికలు



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, కార్లర్మార్క్ నగర్, ఎన్టీఆర్ నగర్, సాయి గణేష్ కాలనీల నుంచి 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 200 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నేను నాకు ఉన్న తక్కువ సమయంలో మీ మీ దగ్గరికి రాకుండా నన్ను నమ్మి ఓటు వేసిన మీ అందరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని మీకు కష్టాలలో మీ ఊరి సమస్యలు ఎప్పటికీ మీకు తోడుగా ఉంటానని అలాగే నాకు ఎలాగైతే కష్టపడ్డారో రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత కలయికతో వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పురాణం రవి, షేక్ జావేద్, పైసా మహేష్, ఈర్ల రాజేందర్, పిట్ట సుధీర్ మరియు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కార్లర్స్ మార్క్ నగర్ నుంచి లింగస్వామి జున్ను కుమార్ రాపర్తి కరుణాకర్ రాపర్తి శ్రీనివాస్ ఇమ్మడి తిరుపతి రాము నాయక్ మరపాక మహేష్ ఎన్టీఆర్ నగర్ నుంచి లాగల బిక్షపతి, సంగేపు రవికుమార్, పల్లెపాటి రమేష్ రెడ్డి, కలకోట్ల వినోద్ కుమార్, బాలాజీ నగర్ నుంచి ఇనుముల బాబు, రవీందర్, పత్రి బాబయ్య పత్రం గురుమూర్తి గంధం పరమేష్ గంధం సారంగపాణి, కడ మంచు కుమార్, గంధం శ్రీను, పత్రి లక్ష్మణ్, సాయి గణేష్ కాలనీ నుంచి సుశీల, కొండ భాగ్య, కల్పన, లలిత, రమ్యశ్రీ, పద్మ, సంధ్య మహిళలు యువత నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది.

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్

**వరంగల్, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా వాసి,మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడుగా, అధినేత తో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.



## జర్నలిస్టుకు ఆర్థిక సాయం



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల అక్షరశక్తి విలేకరిగా పనిచేస్తున్న సుదమల్ల ప్రశాంత్ తండ్రి సారయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా అక్షరశక్తి పత్రిక ఎండీ పల్లె రవి వంశీమోహన్, బ్యూరో చీఫ్ ములుక రవి పలువురు విలేకరులతో కలిసి పరకాలలో శుక్రవారం ప్రశాంత్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అక్షరశక్తి విలేకరుల సహకారంతో ప్రశాంత్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా క్రైం రిపోర్టర్ గౌతమ్, మడికొండ విలేకరి సుదమల్ల శ్రీనివాస్, హసన్‌పర్తి విలేకరి మధుకర్, పరకాల పట్టణ విలేకరి బొచ్చు శ్రీధర్, శాయంపేట విలేకరి గణేష్, స్థానిక సీనియర్ విలేకరులు గిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కాళ్లపై నుంచి వెళ్లిన ఆర్టీసీ బస్సు



**వరంగల్, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ మహిళ కాళ్లపై నుంచి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మహిళ రెండు కాళ్లు విరిగిపోయాయి. ఈ విషాదకర సంఘటన శుక్రవారం హనుమకొండ బస్టాండ్‌లో చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన మహిళ హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన కావటి రాజక్క (48)గా గుర్తించారు.
గుర్తించిన స్థానికులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

### పాలకుర్తి విజయ్ కుమార్

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ మేధావి అఖండ విప్లవ జ్యోతి ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించాలని జిల్లా కేంద్రంలో గాని డివిజన్లో గాని గ్రామ గ్రామాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఒక పండుగ వాతావరణం లాగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాలు కుల సంఘాలన్నీ పెద్ద ఎత్తు న నిర్మించాలని అలాగే ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు మహిళా సంఘాలు అంబేద్కర్ జయంతిని నిర్వహించాలని కోరారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో గల సాంఘిక ఆర్థిక రాజకీయ అసమానతులపై చరిత్రత్మక ఉద్యమాలను నిర్వహించి ప్రపంచ సాంఘిక ఉద్యమాలలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించిన సాంఘిక ఉద్యమకారుడు 14 ఏప్రిల్ రోజున భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా గ్రామ గ్రామాన జరుపుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్



## మంజూరైన బీటీ రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

### వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన మండల ప్రజలు.

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మండలంలోని అన్ని గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో గత కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బీటీ రోడ్లకు నిధులను మంజూరు చేసిన ప్రస్తుత ప్రభుత్వం వాటిని ఇప్పటికీ ప్రారంభించకపోవడం పట్ల మండలంలోని ముచింపుల తండా, రంగాపురం, దస్తగిరి పల్లి, అ ర్షణపల్లి, నాగరాజు పల్లి, మామిండ్ల వీరయ్య పల్లి, పంతులుపల్లి, చిన్న తండా గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ పూలతో స్వచ్ఛందంగా శాంతియుత పద్ధతిలో ప్రారంభం కానీ రోడ్లపై నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు



మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది మండల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన నిధులు నిర్వీర్యం అవుతున్నాయని ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వేసవి కాలం లోపే బీటీ రోడ్లు పూర్తయ్యే విధంగా కాంట్రాక్టర్లు, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి మంజూరైన నిధులను వెనక్కి వెళ్లకుండా వెంటనే పనులను పూర్తి చేసి ప్రారంభించాలని ఆయా గ్రామ ప్రజలు కోరారు.

## గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ప్రత్యక్షం..

### ఆరోగ్య శాఖ అధికారులపై ఆగ్రహం

**మహబూబాబాద్, నేటిధాత్రి :**
రోగులకు ఎక్కించే గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ప్రత్యక్షమైంది. దీంతో రోగి కుటుంబ సభ్యులు ఆరోగ్య శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెలుగు చూసింది.
దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన నరకుటి సునీత అనే మహిళ తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో ఆమె దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. డాక్టర్ అందుబాటులో లేరని చెప్పి, అక్కడున్న సిబ్బంది ఓ రెండు గ్లూకోజ్ బాటిల్స్‌ను రోగికి అందజేశారు. ఇంటికి వెళ్లి గ్లూకోజ్ ఎక్కించుకోవాలని ఆమెకు సూచించారు. బాధితురాలు ఇంటికి చేరుకుని, గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించింది. ఒక గ్లూకోజ్ బాటిల్‌లో నాచు ఉండడాన్ని ఆర్ఎంపీ డాక్టర్ గమనించి, ఆమెకు సూచించాడు. దీంతో షాక్‌కు గురైన బాధితురాలి కుటుంబ సభ్యులు ఆరోగ్య శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి ఆరోగ్య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలి

- హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోడీ నిలుస్తారు.
- బీజేపీ పాలనలో దేశం దిగుమతుల నుంచి ఎగుమతుల స్థాయికి ఎదిగింది
- మోడీ వచ్చాక దేశంలో మతకలహాలు, కర్ఫ్యూలు కనుమరుగు.
- బీజేపీ సీనియర్ నాయకుడు తడుక అశోక్ గౌడ్

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకెళుతోందని, భారతదేశం మూడవ ఆర్థిక దేశంగా నిలబడాలి అంటే.. బిజెపికి ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకుడు తడుక అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ ప్రధానిగా నిలువబోతున్నారని, అందుకు దేశ ప్రజానీకం మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని మోడీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు కనుమరుగయ్యాయని, కాంగ్రెస్ హయాంలో దేశానికి అన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి, నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక భారతదేశం ఎగుమతులు చేసే స్థాయికి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని ప్రపంచ దేశాల్లో భారత దేశ కీర్తిని చాటిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి బలపరిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగిపోయిందని, నేడు అవినీతి రహిత పాలనను అందిస్తూ ఆదర్శ ప్రధానిగా నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. 500 సంవత్సరాల భారతదేశ ప్రజల ఆకాంక్ష ఐనా అయోధ్యలో రామమందిర కలను నెరవేర్చి ఆలయంలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన చేసి ప్రపంచ దేశాలను సైతం భారతదేశ వైపు చూసే విధంగా చేయడం జరిగింది. అదేవిధంగా ఆర్టికల్ 370 రద్దు చేసి, ఆ రాష్ట్రానికి స్వేచ్ఛా వాయువులు తీసుకువచ్చిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ కుటుంబ పార్టీ లు అని, అటువంటి కుటుంబ పాలన పార్టీలకు ప్రజలు చరమగీతం పాడి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ని మండల ప్రజలు ఆదరించి అఖండ విజయాన్ని అందిస్తేమూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ అవతారని అందుకు ప్రజలు తమ ఓటు ద్వారా బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.





# బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నది కేసీఆరే

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే
- ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్
- రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు
- రేవంత్ రెడ్డి మైక్ వీరుడు.. కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు
- పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్ మాత్రమే
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్



**రంగారెడ్డి ,నేటిధాత్రి:**
శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు.. ఎందుకంటే రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు.. పిరమైన ప్రధాని అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..? మన ఐదు మండలాలను గుంజుకున్నందుకా..? భద్రాద్రి రామున్ని పట్టించకోనందుకా..? కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనందుకా..? పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయో హెూదా ఇవ్వనందుకా..? ఐటీఐఆర్ రద్దు చేసినందుకా..? నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకా..? ఎందుకు ఓటు వేయాలి. ఈ పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.
రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే వారి నిజస్వరూపం బయటపెట్టాలి. మనం యాదాద్రిని ఎంతో అద్భుతంగా నిర్మించాం. కానీ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలి. మోదీ దేవుడని బండి సంజయ్ అంటడు. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడా..? మోదీ వల్లే దేశానికి భద్రత అంటడు బండి సంజయ్. ఎవరున్న ఈ దేశానికి ఇబ్బంది లేదు. కేంద్రంలో మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. మీ ఆశీర్వాదంతో 12 సీట్లు ఇస్తే మనమే చక్కం తిప్పే పరిస్థితి రావొచ్చు. మన గొంతు వినబడాలంటే పార్లమెంట్‌లో మనోడు ఉండాలని కేటీఆర్ అన్నారు.

### రేవంత్ రెడ్డి మైక్ వీరుడు.. కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. అనుమతులు కూడా తెచ్చాం. ఆ కంపెనీలకు జాగ ఇచ్చి లక్షల మందికి కొలువులు తెచ్చే ఫార్మా సిటీని నడుపుకునే తెలివి లేని సన్నాసులు కాంగ్రెస్ నాయకులు. కంపెనీలు, ఫ్యాక్టరీలు, యూనివర్సిటీలు, కాలేజీలు వస్తే రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది. ఫాక్స్‌కాన్ తెప్పించాం.. మే నెలలో ప్రారంభం కావాల్సిన ప్రాజెక్టు. కానీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు అని కేటీఆర్ తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల తర్వాత అన్ని పథకాలకు మంగళం..

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు రేవంత్ రెడ్డి మంగళం పాడుతారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వంద రోజుల్లో ఫ్రీ బస్సు ఒక్కటే స్టార్ట్ చేసిండు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫ్రీ బస్సుకు మంగళం పాడుతాడు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి రూ. 1400 కోట్ల నష్టం వచ్చింది. తులం బంగారం అనగానే మహిళలు సెంటిమెంట్‌కు పడిపోయి ఓట్లు వేశారు. కానీ తులం బంగారం ఇవ్వడం లేదు. ఈ విషయాలను వివరంగా చెప్పాలి అని కేటీఆర్ సూచించారు.

### పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్ మాత్రమే : కేటీఆర్

దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.
విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు.
విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ

- సీఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు
- జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్.నేటిధాత్రి:
పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ. 30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కువ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గంద్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ. 2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే
రూ. 700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ. 2200 చెల్లించాలని, రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు.
బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

## డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తావా

- ఆరూరిని ఆదరించి అందలం ఎక్కించా
- ఘాటు విమర్శలు చేసిన కడియం

**వరంగల్,నేటిధాత్రి:**
తనకు ఎప్పుడైనా డబ్బులు ఇచ్చవా?.. దమ్ముంటే నిరూపించాలని అరూరి రమేష్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అరూరి రమేష్ ఒకప్పుడు తన దగ్గర సాధారణ కార్యకర్తగా ఉన్నాడని.. ఆయన్ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను చేశానన్నారు. తన ద్వారా ఎదిగిన ఆరూరి రమేష్ తనకు వెన్నుపోటు పొడిచాడని కడయం మండిపడ్డారు. శుక్రవారం ఆయన వరంగల్ లో మీడియాతో మాట్లాడుతూ.. తన కూతురు ఇక్కడే పుట్టి పెరిగిందని.. ఇక్కడే ఉద్యోగం చేసిందని.. తన క్లాస్‌మెట్‌ను ప్రేమ వివాహం చేసుకుందని చెప్పారు. తన కూతురు.. చదువుల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్‌ను ఉపయోగించుకుందని అన్నారు. మతం మారినంత మాత్రాన కులం మారదని 2017లో సుప్రీంకోర్టు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిల్లలకు తండ్రి కులం వర్తిస్తుందని.. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో తన కూతురు పెళ్లి చేసుకుందన్నారు. తన పనితీరే.. తన పెట్టుబడి.. అదే తన కూతురిని గెలిపిస్తుందని చెప్పారు. మంద కృష్ణ మాదిగ కేవలం తన ఒక్కడి వెంట పడడానికి కారణం ఏంటో అర్థం కావడం లేదని.. మాదగిలకు ద్రోహం చేస్తున్న వ్యక్తి మంద కృష్ణమాదిగ అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామంటుందని.. రాజ్యాంగాన్ని మారిస్తే రిజర్వేషన్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీజేపీ నేతలకు రాజ్యాంగంపై అవగాహన లేదని.. పదేళ్ల మోడీ పాలనలో చేసింది ఏమీ లేదు.. కాబట్టి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఇచ్చినట్లు నిరూపిస్తే తన కూతురు పోటీ నుండి తప్పుకుంటుందని కడియం అన్నారు.



- రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.
- రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు.. పని లేదు..
- ప్రజలకు కాంగ్రెస్ మీద కోపం వచ్చింది.
- సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ.
- పదేళ్లలో బిజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా?
- సిద్దిపేట కు అన్యాయం జరిగితే... అక్కను వెళ్ళగట్టితే ఉరుకుందామా...
- సిద్దిపేట ప్రజలుగ చీము నెత్తురు ఉన్నోళ్ళం మళ్ళీ కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి మోస పోదామా...



# గులాబీ జెండాకు ప్రాణం పోసింది సిద్దిపేట

- సిద్దిపేట అభివృద్ధి పై కాంగ్రెస్,బీజేపీ పార్టీ లు రెండు అక్కసు వెళ్ళబుచ్చారు....
- సిద్దిపేట అంటే ప్రత్యేకత... గౌరవం ఉంది.... ఆ ప్రత్యేకతను మరో సారి చాటుకుందాం....

**సిద్దిపేట,నేటిధాత్రి:**
రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావుహెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకు పోయాడని ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు, పని లేదని విమర్శించారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ.

**బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..**

సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్లలోబీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజల్లిండ్లు.. ఇప్పుడు మోదీని బడేమియా అంటుంటున్నడని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.
ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలి. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

## భాజపాకి ఓటు అడిగే హక్కు లేదు

- ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారు
- చేనేతలకు కేంద్ర ప్రభుత్వం మొండిచేయి
- 14న దీక్షకు దిగనున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో భాజపాకి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపాను వ్యతిరేకిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేసిందని, తెలంగాణ అమరవీరులను అవమానించిందని విమర్శించారు. భాజపా, భారాస కలిసి కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇదిలావుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్షకు పూనుకున్నారు. ఏప్రిల్ 14న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలపై పొన్నం దీక్ష చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో దీక్షకు దిగనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూం ఇచ్చిన వాళ్ళనే బీఆర్ఎస్ ఓట్లు అడగాలని అన్నారు. ‘మాకు ఒక్క వేలు చూపిస్తే.. మేం నాలుగు వేళ్ళు చూపెడుతాం‘ అని అన్నారు. పదేండ్లు మంత్రిగా ఉన్న హరీష్ రావు బుద్ధి ఉండే మాట్లాడుతున్నాడా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడడంపై మోదీ అవహేళన చేశారని.. తెలంగాణ అమరులను ప్రధాని తెలంగాణలో ఓట్లు అడగడానికి మోదీకి ఏం హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ‘ తెలంగాణకు బీజేపీ చేసిందేంటి? కొత్త రాష్ట్రానికి పదేండ్లలో బీజేపీ ఇచ్చిందేంటి? దేశాన్ని అదాని, అంబానీకి అమ్మడం తప్పా మోదీ ఏం చేశారు? బీజేపీని వ్యతిరేకిస్తే ఈడీ, సీబీఐలతో ఇబ్బంది పెడుతున్నారు. రాముడి ఫోటో పక్కన మోదీ ఫోటో ఎలా పెడుతారు. అభివృద్ధి ఏం చేశారని అడిగితే అది పక్కన పెట్టి గాలి కబుర్లు, సొల్లు కబుర్లు చెబుతున్నారు‘ అంటూ విరుచుకుపడ్డారు. రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం తప్పన్నారు. సికింద్రాబాద్‌కు తెలంగాణ బీజేపీ అధినేత కిషన్ రెడ్డి ఏం చేశారని నిలదీశారు. చేనేత కార్మికులకు బీజేపీ అన్యాయం చేసిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు నార్త్ ఇండియాలో ఎలా ఆదుకుంటున్నారో సౌత్ ఇండియాలో కూడా అలాగే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ‘మిషన్ కాకతీయ నీళ్ళు మొత్తం ఎటు పోయాయి? మేం తాగినమా, మీరు తాగారా?‘ అంటూ ప్రశ్నలు సంధించారు. గుర్తింపు కోసమే కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్ మంత్రులపై ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

- ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్దాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

## కవితకు మరోమారు చుక్కెదురు

- సీబీఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
- తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ. 80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు

# 6 గ్యారంటీల అమలుపై ప్రజల్లో చర్చ జరగాలి

- కూకట్ పల్లిలో మెజారిటీ దిశగా ముందుకెళ్లాలి
- కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్,మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్పల్లి నియోజక వర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపురేఖలు మారిపోయాయని, ఈ సందర్భంగా గుర్తుచేశారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,గాలి బాలాజీ,సంజీవరావు,ప్రతాపరెడ్డి,కోప్పిశెట్టి దినేష్,మేకల మైఖేల్ ,అరవింద్ రెడ్డి,చున్నుపాష,తోచర్,గంధం రాజు,అనిల్రెడ్డి,ప్రసన్నకుమార్నరసింహ,లక్ష్మణ్,రజిత,జోజమ్మ , తదితరులు పాల్గొన్నారు.



# సీసీపీఎల్ క్రీడాకారులకు ఏకరూప దుస్తుల అందజేత



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీసీపీఎల్ - (చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్) జయశంకర్ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలో పాల్గొన్న డ్రీమ్స్-11 క్రీడ జట్టుకు క్రీ.శే.ఎంజాల బిక్షపతి స్మారకార్థం మీదుగా రేగొండ వాత్సవ్యులు ఎంజాల రాజు ఆధ్వర్యంలో గంగాధర రాజు చేతుల మీదుగా బహుకరించారు. టోర్నమెంటులో క్రీడాజట్టు గెలుపొంది రోపి విజయతీరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కటుకూరి నరేందర్, నేపాలి రాకేష్ టీం జట్టు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


# విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం మండే పల్లి గ్రామంలో ఈనెల 14వ తారీఖున పెద్దమ్మ దేవాలయం ప్రతిష్ట ఆహ్వానానికి రావాలని మాజీ మంత్రి బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును మండేపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు కేటి రామారావు ని కలిసి రావలసిందిగా కోరారు ఈనెల 14వ తారీఖున జరుగు కార్యక్రమంలో ఉదయం 8 గంటలకు విగ్రహ ఊరేగింపు గణపతి గౌరీ పూజ పుణ్య వాచనము అఖండ దీపారాధన యాగశాల ప్రవేశము అవహేత మంట పారాధన హోమములు జరుగుతాయని కనుక ప్రజలందరూ పాల్గొనని ఈ సందర్భంగా తెలియజేశారు.



# టిఫిన్ సెంటర్ ప్రారంభించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా, నేటిధాత్రి:**
చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈ సీ నగర్ మెయిన్ రోడ్ లో ఆర్ కె టిఫిన్ సెంటర్ ప్రారంభించి టిఫిన్ సెంటర్ ఓనర్ తులసి రాజ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,ప్రభు గౌడ్,శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, పాండుముది రాజు ,భాను చందర్, ప్రభాకర్ రెడ్డి, మురళి గౌడ్,బాబు ముదిరాజ్,ప్రసాద్ రెడ్డి,విజయ్ ముదిరాజ్,వెంకట్ రెడ్డి సదానంద,ధర్మ రెడ్డి,రామ రెడ్డి,నవనీత, సంధ్య,నిర్మల,అరుణ, మున్ని,వసంత తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ డ్రైవర్లకు తప్పనిసరి లైసెన్సులు ఉండాలి

## లేనిచో కఠిన చర్యలు తప్పవు : ఎస్సై మచ్చ సాంబమూర్తి

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం కేంద్రంలో వాహన దారుల కు అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు గణపురం మండలంలోని ట్రాక్టర్ యూనియన్ ఓనర్స్ డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు ట్రాక్టర్ కావలసిన పత్రాలు ముందు వెనక నెంబర్ పెట్టు తో పాటు రేడియం ప్రతి వెహికల్ కు ఉండాలి ఉండడం ద్వారా ప్రమాదాలు జరగకుండా ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ రోడ్డుపైన ప్రజలు ఉన్నా ఇప్పుడు వేగంగా వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలి తొందరపాటు డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయి గ్రామాలలో వేగంతో ట్రాక్టర్లను నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయి అని తెలిపారు ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారించే దం కోసం ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్స్ ఎస్సై ఆధ్వర్యంలో అతికించారు ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు పోలీసులు పాల్గొన్నారు.



# డీసీఏ నిర్లక్ష్యం, మెడికల్ మాఫియా ప్రజలకు సవాల్

- అధికారుల తనిఖీల్లో నిషేధిత మందులు అనేక అవకతోకలు దొరికిన, డి సి ఏ నిర్లక్ష్యంం మాఫియాకు బలం.
- మాఫియా అక్రమాలు, దోపిడిలు కాదట, అది సేవ అంటూ, దాడులు చేస్తే మెడికల్ మూసివేస్తాం అని సవాల్ విసిరిన మాఫియా.
- రెండు రోజులుగా మండలంలోని మెడికల్ షాపులు మూసివేత.మెడికల్ మాఫియా విముక్తి తోనే అమాయక ప్రజల ప్రాణాలకు రక్షణ,
- అధికారులు అమ్ముడుపోయారు,ప్రజలు మేలుకోవాలి, ఆరోగ్య సమస్యలకు ప్రభుత్వ ఆసుపత్రులే శ్రీరామరక్ష.



**మహాదేవపూర్-నేటిధాత్రి:**
ప్రజల ప్రాణాలను గాలిలో కలవకుండా ఔషధాల మాఫియా ఊబిలో పడకుండా ప్రజలను నాణ్యమైన అర్హత కలిగిన ఔషధ విక్రయాలు ఔషధాలు అందించడమే ప్రజా ఆరోగ్య వ్యవస్థలు కీలక పాత్ర పోషించాల్సిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ తమ అధికారాన్ని దుర్వినియోగానికి పాల్పడుతూ అమాయక ప్రజలను మెడికల్ మాఫియాకు బానిస చేసేలా చేస్తుంది. డి సి ఏ వ్యవహారానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మహా మెడికల్ మాఫియా ఒక సాక్ష్యం. అనేక ఔషధాలు నిషేధితం నిబంధనలకు ఉల్లంఘన మెడికల్ నిర్వహణలో కనీస పరిజ్ఞానం అర్హత లేకున్నప్పటికీ అధికారుల తనిఖీల్లో ఇక అవకతవకలు సిజెక్కిన లైసెన్సులు మూసివేత మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవడం నేరంగా భావించిన డి సి ఏ మహా మెడికల్ మాఫియా మరింత రెచ్చిపోవుటకు ప్రోత్సహిస్తుంది. సుమారు 40 రోజులుగా మెడికల్ మాఫియాను గుట్టురట్టు చేసినప్పటికీ 24 మెడికల్ షాపులపై చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు వారిపై కేసు నమోదు చేసిన దాఖలాలు లేవు. గరిచిపోయిన మెడికల్ మాఫియా ఇటు ప్రజలకు అలాగే డ్రగ్ కంట్రోల్ శాఖకు సవాల్ విసురుతుంది. మేము మాఫియా అయినా పరవాలేదు మా పై దాడులు చేస్తారా అంటూ పాము చేస్తుంది సేవ అని చెప్పుకుంటూ మెడికల్ షాపులను మూసివేసి నిరసన తెలపడం చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని రూపు దిద్దింది మహా మెడికల్ మాఫియా.

## డీసీఏ నిర్లక్ష్యం, మెడికల్ మాఫియా ప్రజలకు సవాల్..

ప్రజా ఆరోగ్య వ్యవస్థకు సంబంధించి డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఔషధ విక్రయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు చర్యలు తీసుకుంటూ ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన డిసిఏ అధికార యంత్రాంగం మెడికల్ మాఫియాలకు కొమ్ముకాస్తూ డ్రగ్ కాస్మోటిక్ చట్టం 1947 అలాగే 1940 ప్రధానంగా షెడ్యూల్ హెచ్ బై హెచ్ వన్ లాంటి చట్టాలను అమలు చేస్తూ చర్యలు తీసుకోకుండా కాసులకు కక్కుర్తి పడి నిర్లక్ష్య ధోరణి వహించడం అమాయక ప్రాణాలకు నష్టం బాటిల్ ఏం చేయాలా చేయడం జరుగుతుందని చెప్పడానికి సందేహం లేదు. డి సి ఏ నిర్లక్ష్యానికి అమాయకులు ఇప్పటికే తమ కష్టార్ జీతాలను మెడికల్ మాఫియాకు కట్టబెట్టడం జరుగుతుంది. ప్రజా ఆరోగ్య వ్యవస్థకు సంబంధించి మెడికల్ మాఫియా అమాయక ప్రజల నుండి దోచుకుంటున్న వందల రూపాయలు స్వయ వైద్యం పేదల ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదం. ఇక డి సి ఏ నిర్లక్ష్య ధోరణికి మెడికల్ మాఫియా నేడు డ్రగ్ కంట్రోల్ శాఖతోపాటు ఉమ్మడి మండల ప్రజలకు కూడా సవాల్ విసిరింది. అధికారులు తమకేమీ చీరన్నట్టుగా తమపై దాడులు చర్యలు తీసుకుంటే దానికి ప్రత్యామ్నాయంగా మా దగ్గర కూడా బదులు ఇచ్చే సమాధానం ఉందని రెచ్చిపోవడం తమ మాఫియా కళాపాలను నిర్భయంగా విక్రయాలు జరపడం ప్రజా వ్యవస్థ మరియు అధికార యంత్రాంగంలో ఒక ప్రశ్నార్థకంగా మారింది. సుమారు 40 రోజుల్లో అధికారుల తనిఖీ ఆధారాలతో సహా వరుస కథనాలు మహా మండలంలోని 24 ఔషధ విక్రయ కేంద్రాలకు ఎందుకు తాళం వెయ్యలేదు వారిపై సెక్షన్ 42 ఏ డ్రగ్ కంట్రోల్ ఆక్ట్ రూల్ 65 ఫార్మసీ చట్టం 1948 ఇందుకు అమలు పరచడం లేదు మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని మెడికల్ మాఫియా డ్రగ్ అథారిటీకి సవాల్ విసురుతున్న అధికారుల నిశ్శబ్దం పెద్ద మొత్తంలో ముడుపులు అందడం జరిగింది అందుకే చర్యలు తీసుకోవడం లేదు అని చెప్పడానికి దీనికంటే పెద్ద సాక్ష్యం అవసరం లేదు. షోకాస్ నోటీస్ విషయానికొస్తే జారీ చేయడం జరిగింది అని సమాచారమే తప్ప అధికారికంగా ఇక్కడ కూడా చర్యలు అనేది తీసుకున్న దాఖలాలు లేవు రేపటి రోజు ప్రజా ఆరోగ్య వ్యవస్థలో మహా మెడికల్ మాఫియా ద్వారా పురాణహానికి కేవలం డ్రగ్ కంట్రోల్ అథారిటీ బాధ్యత వహించాల్సిందే అని చెప్పక తప్పదు.

## అధికారుల తనిఖీల్లో నిషేధిత మందులు అనేక అవకతోకలు



డ్రాగ్ అధికారులు తనికి జరిపిన ఎం3డికల్ స్టోర్స్

## దొరికిన, డి సి ఏ నిర్లక్ష్యంం మాఫియాకు బలం..


డ్రగ్ కంట్రోల్ అధికారుల నిర్లక్ష్యం మహా మెడికల్ మాఫియాకు మరింత బలాన్ని చేకూర్చిందని నేటి వరకు చర్యలు తీసుకోకపోవడమే ప్రజల ముందు ఉన్నటువంటి సాక్ష్యం. గత నెల 18వ తేదీన విజిలెన్స్ అధికారులు మండల కేంద్రంలోని నాలుగు మెడికల్ షాపుల్లో తనిఖీలు చేయగా పెద్ద మొత్తంలో నిషేధిత మందులను గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. గుర్తించిన నిషేధిత మందుల్లో సిరప్ తో పాటు పెద్ద మొత్తంలో క్యాప్సిల్స్ అలాగే ఇంజక్షన్స్ ఇలాంటివి ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. నిషేధిత మందులు దొరికిన శ్రీమాతా మెడికల్ స్టోర్, శ్రీ శ్రీ మెడికల్, శివ సాయి మెడికల్, హరిహర మెడికల్ షాపు ల్లో సోదాలు చేయడం ఈ మెడికల్ స్టోర్ లలో నిషేధిత ఔషధాలు పెద్ద మొత్తంలో గుర్తించడం కూడా జరిగిందని తెలుస్తుంది. కానీ మండల కేంద్రంలోని మిగతా మెడికల్ లో అధికారులు తనిఖీలు చేయకుండా అలాగే సూరారం అంబాడ్పల్లి గ్రామాల్లో ఉన్నటువంటి పెద్ద మొత్తంలోని మెడికల్ షాపులకు కూడా నేటి వరకు అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అలాగే మండల కేంద్రంలోని తనిఖీ చేపట్టిన నాలుగు ఔషధ కేంద్రాలకు తక్షణమే షెడ్యూల్ హెచ్ వన్ ప్రకారం వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయలేక పోయారు ఇది కేవలం అధికారులకే తెలుసు. పెద్ద మొత్తంలో నిషేధిత మందులు లభ్యమైనప్పటికీ కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటే మాఫియా కు డి సి ఏ సహకారం ఉందన్నట్టా లేదన్నట్టా అనేది రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ ఉన్నత అధికారులే చెప్పాల్సిన అవసరం ఉంది.

## మాఫియా అక్రమాలు, దోపిడిలు కాదట, అది సేవ అంటూ, దాడులు చేస్తే మెడికల్ మూసివేస్తాం అని సవాల్ విసిరిన మాఫియా..

మహాదేవపూర్ మెడికల్ మాఫియా ప్రస్తుతం నిషేధిత మందులు అర్హత లేకుండా ఔషధ విక్రయాలు కాస్మోటిక్ చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడం లేదట, ఈ మాటలు స్వయంగా మెడికల్ మాఫియా నిర్భయంగా ప్రజలకు అందిస్తున్న సమాచారం. తాము ప్రజలకు సేవ చేస్తున్నాం ఇది అధికారులకు తెలుసు మేము తలుచుకుంటే ఏమైనా చేస్తాం అని పరోక్షంగా ప్రజల్లో చెప్పుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మరోవైపు అధికారుల చర్యలను ప్రశ్నిస్తూ మాఫియా ఒకవైపు ప్రజలకు మెడికల్ లేకుంటే ఔషధాలు మరెక్కడ దుర్గవని రీతిలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా అధికారులు తమ మెడికల్ షాపులను ఎలా తనిఖీ చేస్తారు తనిఖీలు జరిగిన మెడికల్ షాపుల నిర్వాహకులు యూనియన్ మండలమంతా గత వారం రెండు రోజులపాటు అధికారుల తనిఖీలకు తప్పుబడుతూ మెడికల్ షాపులను మూసివేయడం మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రజలు మెడికల్ షాపుల నీతివేతపై అడిగిన వారికి సమాధానం తమపై అధికారులు దాడి చేస్తే మెడికల్లను మూసివేయడం జరిగిందని తాము ప్రజలకు సేవ చేస్తున్నాం మేము లేకుంటే ఎవరు దిక్కు అని ప్రజలను ఎదురు సమాధానాలతో రెండు రోజులు మెడికల్ షాపులను మూసివేసి తిరిగి సోమవారం నుండి యధావిధిగా మండలంలోని మెడికల్ షాపులు కొనసాగడం విశేషం. డ్రగ్ కంట్రోల్ అథారిటీ తనిఖీలు చేస్తే ఔషధ కేంద్రాలు వారు చేసిన తప్పును సర్దుకునే ప్రయత్నంలో ఉంటారు కానీ మహా మెడికల్ మాఫియా డ్రగ్ కంట్రోల్ అధికారుల నే ప్రశ్నించింది దాడులు చేస్తే మూసివేస్తామని ఇటు ప్రజలకు అటు డ్రగ్ కంట్రోల్ అథారిటీకి సవాల్ విసిరింది ఇది మెడికల్ మాఫియా బలం, ఈ బలానికి పరోక్షంగా సహకారం ఇవ్వరు కంట్రోల్ అధికారులే, ఈ వ్యవహారానికన్నా ఎక్కువ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అధికారులకు ఏలాంటి సాక్ష్యం కావాలో మహా మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవడానికి అధికారులే తేల్చి చెప్పాలి.

## రెండు రోజులుగా మండలంలోని మెడికల్





మండలంలోని అంబడ్ పల్లి,సూరరం గ్రామాల్లోని మెడికల్ శాపూలు

## షాపులు మూసివేత.మెడికల్ మాఫియా విముక్తి తోనే అమాయక ప్రజల ప్రాణాలకు రక్షణ..

మహా మెడికల్ మాఫియా తమ ఆగడాలపై అధికారులు తనిఖీలు చేస్తే అది కేవలం నామమాత్ర తనిఖీలు అని చెప్పుకుంటూ తమకేమి ఏమీ కాదని వాస్తవాలను స్థిరపైకి తీసుకువచ్చిన నేటి ధాత్రిపై తప్పుడు ఆరోపణలు చేయడమే తమ లక్ష్యంగా పెట్టుకొని గత వారం రెండు రోజులు మెడికల్ షాపులను మూసి వేయడం జరిగింది. అధికారులను తమపై దాడులు చేస్తే మేము ప్రజలకు ఇబ్బంది పెడతామని నిషేధిత మందులు విక్రయాలు చేసిన తమకు ఎవరు ప్రశ్నించకూడదని కాస్మోటిక్ చట్టం డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఆదేశాలను తుంగలో తక్కి మేము మెడికల్ షాపులను నిర్వహించి వేల రూపాయలు దండుకుంటాం మాకు ఎవరు కూడా ప్రశ్నించాల్సిన అవసరం లేదు తనిఖీలు చర్యలు చేస్తే బదులుగా మండలంలోని మెడికల్ షాపులు మూసి వేస్తాం అంటూ మహా మెడికల్ మాఫియా మరింత రెచ్చిపోయి ప్రజా వ్యవస్థని ఇబ్బందిలోకినట్టే విధంగా వ్యవహరిస్తూ డ్రగ్ కంట్రోల్ అధికారులకు సవాల్ విసురుతుంది. ఈ వ్యవహారానికి కారణం డ్రగ్ కంట్రోల్ అధికారులు డ్రగ్ కాస్మోటిక్ యాక్ట్ తో పాటు డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలు ముల్లంగించినటువంటి మహా మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోకపోవడం నేడు మెడికల్ మాఫియా రెచ్చిపోయి నిర్భయంగా విక్రయాలను కొనసాగించడం జరుగుతుంది. మహదేవ్పూర్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించి సుమారు 30 వేల జనాభాకు మహా మెడికల్ మాఫియా తో ముప్పు ఉన్నప్పటికీ కూడా అధికారుల నిర్లక్ష్యం అమాయక పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. డ్రగ్ కంట్రోల్ ఉన్నత అధికారులు మహా మెడికల్ మాఫియా పై తక్షణమే రాష్ట్ర విజిలెన్స్ ఉన్నత అధికారులతో తనిఖీలు జరిపించి తక్షణమే 24 మెడికల్ దుకాణాలను మూసివేసి వారిపై క్రిమినల్ ప్రొసీజర్ లోని షెడ్యూల్ హెచ్ బై హెచ్ వన్ అమలుపరిస్తేనే ఉమ్మడి మండల పేద ప్రజల ప్రాణాలకు డ్రగ్ కంట్రోల్ శాఖ కాపాడినట్టు ఉంటుంది. లేదంటే మహా మెడికల్ మాఫియా అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకునే పరిస్థితులు ఎంతో దూరం లేవని స్పష్టమవుతుంది.

## అధికారులు అమ్ముడుపోయారు,ప్రజలు మేలుకోవాలి, ఆరోగ్య సమస్యలకు ప్రభుత్వ ఆసుపత్రులే శ్రీరామరక్ష..

మహా మెడికల్ మాఫియా నుండి అధికార యంత్రాంగం పేద ప్రజలను కాపాడే పరిస్థితి ప్రస్తుతం ఎక్కడ కనబడడం లేదు. సుమారు 45 రోజుల నుండి కనీస చర్యలకు కూడా జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడం ఒక సాక్ష్యం. నేడు మెడికల్ మాఫియా రెచ్చిపోయి అధికారం యంత్రాంగాన్ని ప్రశ్నించే పరిస్థితికి దారి తీయడం కూడా డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ మాఫియాకు పరోక్షంగా సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రాష్ట్ర ఉన్నత అధికారులు మాత్రమే దీనికి పరిష్కారం కానీ కిందిస్థాయి అధికారుల వివరణ కూడా రాష్ట్రస్థాయి అధికారులు పరిగణంలోకి తీసుకోవడం కూడా జరుగుతుంది. మాఫియా మాత్రం వెనుకడుగు వేయకుండా అధికారుల చర్యలు దాడులకు బలంగా తట్టుకునే శక్తి మహా మెడికల్ మాఫియా ఉంది. ఇప్పటికే అనేక అధికారులు మెడికల్ మాఫియా కు పరోక్షంగా సహకరిస్తూ చర్యలకు ముందే సమాచారాన్ని అందిస్తూ తనిఖీలకు ముందు కూడా అధికారులు సమాచారంతో మాఫియా అంతా ఒక్క జాగాల చేరి అధికారులను తప్పుదారి పట్టించే ప్రయత్నం కూడా చేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో మండల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ముందుకు సాగాలి. మండల ప్రజల ఆరోగ్య వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలతో మెడికల్ షాపులపై ఆధారపడకుండా ఆయా గ్రామాల్లోని ఆశా వర్కర్ ఏ ఎన్ ఎం తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంప్రదించాలి అలాగే మరింత ఆరోగ్య సమస్య కలిగినప్పుడు గ్రామాల్లో అలాగే మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలో మెడికల్ షాపుల యజమానుల స్వీయ వైద్యానికి పోకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అర్హత కలిగిన డాక్టర్లను సంప్రదించి తమ ఆరోగ్య సమస్యలను ఉచిత ఔషధాలు తోపాటు ఉచిత చికిత్సతో తమ ఆరోగ్యానికి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కష్టపడి సంపాదించిన సొమ్మును మెడికల్ మాఫియా పాలు చేయకుండా ప్రతి ఆరోగ్య సమస్యకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులు అలాగే ఆశా వర్కర్లు గ్రామ గ్రామాన ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుంది. వారి సలహా సూచన మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రభుత్వ ఆసుపత్రులకు సంప్రదించి సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవడం మీ చేతుల్లో ఉంది. రాష్ట్ర ట్రక్ కంట్రోల్ అధికారులు మహా మెడికల్ మాఫియా పై ఇలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# ఎమ్మెల్యేను కలిసిన కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,), నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండలంలోని పులుసు బొంత ప్రాజెక్టు సంబంధించి మరొకసారి సర్వే నిర్వహించి రైతులెవరు నష్టపోకుండా న్యాయం చేయాలని మండల రైతులతో కలిసి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొగ్గలి రవి గారు, రామకృష్ణ గారు,కార్యకర్తలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు...



# కన్వీనర్, కో కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ గా మల్లారెడ్డి,కోకన్వీనర్లుగా పద్మయ్య,ప్రసన్న కుమారీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్రావు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్రావు,కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ

- ఉమ్మడి వరంగల్ జిల్లాకు బీజేపీ ద్రోహం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు
- వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు




**భూపాలపల్లి, నేటిధాత్రి :**
శుక్రవారం భూపాలపల్లి జిల్లాలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భూపాలపల్లి లోని కొమురయ్య భవన్లో కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ జిల్లా సదస్సుకు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సీపీఎం, జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అధ్యక్షవర్గంగా



వ్యవహరించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని, దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీ లోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ లను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీ లోకి చేర్చుకుని క్లీన్ చీట్ ఇస్తున్నారని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందుత్వం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని, దళిత వ్యతిరేక పార్టీ అయిన బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం సరికాదని అన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే ఉన్న రిజర్వేషన్ లను ఎత్తివేయడం ఖాయమని, అలాంటి పెత్తందారుల పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తగదని అన్నారు. బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో నిధుల కేటాయింపులో వివక్ష చూపించిందని, విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు నెరవేర్చ లేదని, విద్యుత్ ను కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని కోరారు. సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు జె.వెంకటేష్ మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించలేకనే మతోన్మాద ఎజెండా ఎత్తుకున్నదని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే శక్తులను నియంతృత్వంగా అణిచి వేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ విధానాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా అనుసరించుకుంటూ వచ్చిందన్నారు. ఇలాంటి బీజేపీ, బీఆర్ఎస్ లాంటి బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడ గట్టి ముందుకు సాగాలని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, సామాన్యుల ఆదాయం తగ్గి ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయం పెరగడానికి మోదీ విధానాలే కారణమని, మోడీని ఎన్నికలలో ఓడిస్తేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సదస్సులోఎమ్ సి పి ఐ యు నాయకుడు ఉపేందర్ రెడ్డి సీపీఐ, సీపీఎం, ఎం సీపీఐ, న్యూడెమోక్రసీ, సీపీఎం ఎంఎల్, లిబరేషన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్...పట్టణంలో బిజెపి పార్టీకి చెందినా %దీజ% సెల్ , %ాజ% సెల్ అధ్యక్షులు వీరమల్ల రాజయ్య(పాల రాజు) బంగారు ప్రసాద్ ,రెల్లి కులస్తులు, పాడి రైతు సంఘం నాయకులు 300 మంది చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంఎల్ఏ పార్టీ కండువాలు కప్పి సాధార%శీ%గా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆరు గారంటీ పథకంలో ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బారి మెజారిటీ తో గెలిపిచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, %జూ౩౩% ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఎర్రం సాగర్ రెడ్డి ,మైనార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్ ,యూత్ పట్టణ అధ్యక్షులు మోకనపల్లి రామకృష్ణా, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, గోపతి భానేష్, ఉప్పులపు సురేష్ ,పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు ,బత్తుల వేణు,గండి కుమార్, మహిళ నాయకురాలు దీపా, కమల, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు

**భద్రాచలం, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అత్యవసర సమావేశం భిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని మండల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ భిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భద్రాచలం మండలంలో పెట్టే సమావేశంలో మాకు సమాచారం అందించకుండా మాకు ఏ విషయంలో చెప్పకుండా వారు ఏర్పాటు చేసుకున్న ఏజెంట్లతోని పార్టీ కార్యక్రమాలు నడిపిస్తున్నందున దానికి నిరసనగా మేము ఈరోజు ముకుమ్మడిగా భిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేస్తున్నాము భిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసిన వారు మండల ప్రధాన కార్యదర్శిగా కొండిశెట్టి కృష్ణమూర్తి బీసీ సెల్ మండల



అధ్యక్షులు చింతాడి రామకృష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట్ అభయాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ తాళ్ల రవికుమార్ డైరెక్టర్ ఒగ్గు రమణ డైరెక్టర్ ఎం వి రమణ కనకదుర్గమ్మవారి డైరెక్టర్ పొనుగుపాటి సీత మహిళా మండల అధ్యక్షులు జాస్తి గంగా భారతి మాజీ మహిళా మండల అధ్యక్షులు కేతినేని లలిత మాజీ ఎంపీటీసీ మానే కమల మాజీ ఎంపీటీసీ జ్యోతి మహిళా నాయకులు సాయి కుమారి అనురాధ సత్యవేణి మైథిలి బేబీ శివపార్వతి రమణ సలోమి అన్ని బూత్ కమిటీల ఇన్చార్జిలు మండల కమిటీ ట్రెజరర్ కూ రపాటి ప్రసాద్ రాజు మోటార్ సైకిల్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రతి ప్ భాను బార్బర్ యూనియన్ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్ భద్రాచలం పట్టణంలో ఉన్న 42 పోలింగ్ బూతుల గాను 32 భూత్ ఈ జించార్జీలందరూ ముకుమ్మడు రాజనామ చేస్తున్నట్లుగా తెలియజేయునది.

# ఘనంగా ముగిసిన రంజాన్ పండుగ

## జీవిత పాఠాన్ని నేర్పించింది రమదాన్ : కూన

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
రంజాన్ పండుగ రోజు ఆయా ఈద్గాల వద్ద వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మైనారిటీ సోదరులు వారితో ప్రార్థన కు వచ్చిన వారే, కాకుండా స్నేహితులు బంధువులకు ఆలింగనం చేసుకుంటూ, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ని 123 డివిజన్ లో ఉన్న హైదర్ నగర్ గ్రామంలోని పలు వురు మైనారిటీ ముస్లిం సోదరులు యువకులు మత పెద్దలు హైదర్నగర్లోని అంబా ఫర్నిచర్ షాప్లో కూర్చొని ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూడా సత్యంగౌడ్ కు ప్రత్యేకంగా గుంపులు గుంపులుగా మైనారిటీ సోద రులు వచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ



జేస్తూ,సిర్కుంబాకు బదులు పేద లడ్డు లను తినిపించారు.ఈ సందర్భంగా మన మంతా ఒకటే అన్న సంకే తంతో పెద్ద వయసుకు సంబంధించిన వారు,మరి కొంతమంది యువకులు కూడా అన్న దమ్ములాగా ఎంతో ఉల్లాసంతో కలవడం తనకెంతో ఆనందాన్ని కలిగిందని కూన సత్యంగౌడ్ తెలియజే శారు.ఈయనకు కలిసిన వారిలో షేక్ షరీఫ్,హమీద్,హా బీబ్ భాయ్,ముజ్జు భాయ్,జమీరుద్దీన్,మాణిక్యం,మారుతిరావు,తది తరులు పాల్గొన్నారు.

# టీహబ్‌లో డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఇన్నోవేషన్ సమ్మిట్

**డెస్క్, నేటిధాత్రి :**
రక్షణ శాఖ, విమానయాన రంగంలో దేశీయంగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు టీ హబ్‌లో డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఇన్నోవేషన్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. మే 1న నిర్వహించే సమ్మిట్‌లో రక్షణ శాఖకు, ఏరోస్పేస్ రంగాల్లో కొత్తగా స్టార్టప్‌లను ప్రారంభించి ఆవిష్కరణలు చేస్తున్న వారు పాల్గొనవచ్చని టీ హబ్ ప్రతినిధి తెలిపారు.
ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమ్మిట్‌లో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతినిధులు, వెంచర్ క్యాపిటలిస్టులు, విద్యా సంస్థల నిపుణులు, రక్షణ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన నిపుణులతో డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సమ్మిట్ ఉంటుందని, మరిన్ని వివరాలకు ఈ కింది లింకు (%https://bit.ly/4cTzjGU% )లో సంప్రదించాలని తెలిపారు.

# భారీగా నకిలీ నోట్ల పట్టివేత..

## ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
మైలార్‌దేవ్‌పల్లిలో నకిలీ నోట్లు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఏపీలోని చిత్తూరుకు చెందిన నిందితులు గంగరాజు, అభినందన్ నుంచి రూ. 7 లక్షలు విలువ చేసే రూ.500 నోట్లు స్వాధీనం చేసు కున్నారు. నకిలీ నోట్లను మహారాష్ట్రలో ముద్రిస్తున్నట్లు నిందితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ ముఠాలో ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మా పార్టీ అభ్యర్థి మీద పిచ్చి పిచ్చి కూతలు కుస్తే నాలుక చిరేస్తా

## ఎమెమల్యే కేఆర్ నాగరాజు..

**హనుమకొండ, నేటిధాత్రి :**
హనుమకొండ డిసిసి భవన్‌లో వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జి %ఈ% పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన బిజెపి పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీద చేసిన అనుచిత వ్యాఖ్యల పై ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య మరియు సహచర శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మా పార్టీ అభ్యర్థి మీద పిచ్చి పిచ్చి కూతలు కుస్తే నాలుక చిరేస్తా అని తెలియ జేస్తూ ఖబర్దార్ మరల వ్యక్తిగతంగా దూషిస్తే మేము నువ్వు చేసిన అక్రమాల మీద ప్రజలకు తెలియజేసి నిన్ను జైలు పంపించటం కాయం




అని ఖబర్దార్ కబ్జాకోరు అరూరి రమేష్ ఇకనైనా నీ బుద్ధి మార్చుకో అని హెచ్చరించటం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ ఎం.పీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీంద్రరావు వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమ్మిండ్ల శ్రీనివాస్, కత్తి వెంకటస్వామి తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# 17న శ్రీరామనవమి శోభాయాత్ర

## ఏర్పాట్లపై నగర సీపీ సమీక్ష

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్‌లో శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ మేరకు శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహణపై పోలీసులు, వివిధ శాఖ అధికారులతో హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. గతేడాది జరిగిన పొరపాట్లు ఈసారి పునరావృతం కానివొద్దని సూచించారు. వేడుకల సమయంలో హైదరాబాద్‌లో మత సామరస్యం వెల్లివిరియాలన్నారు.
శ్రీరామనవమికి సమయం తక్కువగా ఉందని, అధికారులు సెలవు రోజుల్లో కూడా పని చేయాలని సీపీ ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త ఉండకుండా చూడాలని సూచించారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణేశ్ ఉత్సవాలు, విజయదశమి పండుగల నిర్వహణలో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.



వీలైనంత త్వరగా శోభాయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు.

# పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న కొండేటి శ్రీధర్


**డెస్క్, నేటిధాత్రి :**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి గారి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమ్మేళనానికి ముఖ్య అతిథిలుగా బిజెపి తెలంగాణ రాష్ట్ర లోకసభ ఎన్నికల ఇన్చార్జి అభయ్ పాటిల్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డీ, పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్, క్లస్టర్ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు మార్తినేని దర్మారావు, రాష్ట్ర పొలిటికల్ ఇంచార్జి గరికపాటి రామ్మోహనరావు,మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, పార్లమెంటు ప్రబారి డాక్టర్ మురళీధర్ గౌడ్ హాజరైన ఈ సమావేశంలో కొండేటి శ్రీధర్ గారు మాట్లాడుతూ అనంతరం రవికుమార్ మాట్లాడుతూ...వరంగల్ పార్లమెంట్ స్థానం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పనిచేయాలని కోరడం జరిగింది. కేంద్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి ప్రతి ఇంటికి చేరవేసేలా ప్రతి కార్యకర్త కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి మండల / డివిజన్లలో మురికివాడలు,బస్తీలు,దళిత బస్తీల లోని ఓటర్లను తప్పకుండా చేరుకునే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని తద్వారా అధిక ఓటు శాతం వచ్చే అవకాశం ఉంటుందని ప్రతి బూతులో 370 ఓటు తగ్గకుండా,మనమందరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీల బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు పాల్గొన్నారు..

# దుండిగల్‌లో చిన్నారిపై వీధి కుక్క దాడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో వీధి కుక్కలు చెలరేగి పోతున్నాయి. ఐదేండ్ల లోపు పిల్లలనే లక్ష్యంగా చేసుకుని ప్రతాపం చూపిస్తున్నాయి. కొంత కాలంగా నగరంలో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వాటికి కొనసాగింపుగా శుక్రవారం దుండిగల్‌లో వీధి కుక్క ఓ చిన్నారిపై దాడిచేసి గాయపర్చాయి. ఇంటి ముందు ఆడుకుంటున్న నాలుగేళ్ల అనన్య అనే చిన్నారిపై వీధి కుక్క దాడి చేసి గాయపరిచింది. గాయపడిన అనన్యను దవాఖానకు తరలించారు. కాగా, చిన్నారిపై దాడి చేసిన కొద్ది సేపటికే వీధి కుక్కలు మరో మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని, చిన్నారులకు రక్షణ కల్పించాలని మున్సిపాలిటీ అధికారులను స్థానికులు కోరుతున్నారు.



# భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగరాలి

- భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి
- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**నల్గొండ జిల్లా, నేడిధాత్రి :**
భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని, పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎం.డి జహంగీర్ ను గెలిపించాలనిఆయన అన్నారు. శుక్రవారం గట్టుపల మండల కేంద్రంలో సిపిఎం చండూరు, గట్టుపల మండలాల విస్తృత స్థాయి సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య అధ్యక్షతనసమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని ఆయన అన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలనిపాదయాత్రలు,సాగు,త్రాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారనిఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని ఆయన అన్నారు.దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ద్యేయంగా బీజేపీ పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఏఏ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఇ.డి, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. బిజెపి గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పిందన్నారు. నల్ల డబ్బును బయటికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికి 15లక్షలు జమ చేస్తామని చెప్పిందన్నారు. ఆమాట ఎక్కడికి పోయిందోనన్నారు మరోవైపు బిజెపి అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంల్ 1600 కోట్ల రూపాయల అవినీతి జరిగితే 800 కోట్ల రూపాయలు బిజెపికి పార్టీకి చేరాయన్నారు. ఈ ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సిపిఎం పోరాడిందన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. విద్యా రంగానికి కేవలం 0,4% మాత్రమే నిధులు కేటాయించారని విద్యను పూర్తిగా ప్రయివేటికరణ చేశారన్నారు. ఆకలిశుచిలో మనదేశం 111 స్థానంలో ఉందన్నారు. లిక్కర్ కేసులో బిజెపికి ఆరవిందో పార్మా కంపెనీ అధినేత శరత్ చంద్రారెడ్డి ద్వారా 60 కోట్ల రూపాయల ముడుపులు ముట్టాయన్నారు. వ్యాపారస్తులు వేరు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారని అన్నారు. కానీ నేడు వ్యాపారస్థులే రాజకీయ నాయకులుగా మారారన్నారు. నేటి ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు ఉన్న అధిపతులు పోటీ చేస్తున్నారని వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గం ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసునన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు నేడు ప్రజలు వాటిని అనుభవిస్తురన్నారని అన్నారు.. మునుగోడు నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని, అందుకు మునుగోడు నియోజకవర్గం ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య, సిపిఎం చండూరుమండల కార్యదర్శి మొగు దాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎం గట్టుపల్ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, పి.శ్రీను, ఖమ్మం రాములు, కర్నాటి తుకారం,పెద్దగాని నరసింహా, బి నరసింహా, బి యాదయ్య, విశ్వనాథం,అబ్బయ్య,ఈరటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎండలతో నేతల హైరానా !



డెస్క్,నేటిధాత్రి:
లోక్‌సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఓ వైపు ఎండ వేడిమి.. మరోవైపు ప్రచార వేడితో అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అనేక సమస్యలను నేతల ముందుంచి ప్రజలు నిలదీస్తున్నారు. నేతలు కూడా హామీలు గుప్పించి, ప్రజలను బుట్టలో వేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అన్ని పార్టీల నేతలు ఒకరిని మించి ఒకరు నగదు బదిలీ పథకాలపై ఉదారహామీలు ఇస్తున్నారు. ఇలా హామీలతో చల్లని వరాలు ఇస్తున్న నేతలు ఎండల వేడిమికి బెంబేలెత్తి పోతున్నారు. ఎందుకంటే ..ఎండయినా ప్రచారం చేయాల్సిందే. ప్రజలను కలవాల్సిందే. వారు చెప్పే బాధలు వినాల్సిందే. ఈ క్రమంలో కార్యకర్తలను ఎండలో తిప్పడానికి నానా కష్టాలతో పాటు, ఆర్థికంగా కూడా ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. కార్యకర్తలను ఎండలో తిప్పాలంటే పలురకాలుగా ఖర్చు చేయాల్సి వస్తోంది. దేశం అంతా ఎండల వేడి తీవ్రం అవుతున్న వేళ అన్ని పార్టీలు ప్రచారంలో నానా ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల అభ్యర్థులు ఉదయం 10 గంటలు, సాయంత్రి నాలుగు తరవాత సమయాన్ని ఎంచుకుని ప్రచారంలోకి వెళుతున్నారు. ఒక్కో రాష్ట్రంలో పోలింగ్ తేదీలు ఒక్కో రకంగా ఉన్నాయి. ఉమ్మడి ఎపిలో మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ఇప్పటికీ ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలు కలిసి రావడం లేదు. జనసమీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరమవుతోందని అభ్యర్థులు వాపోతున్నారు. లోక్‌సభ,అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రధాన పార్టీలు బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాయి. భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతు న్నాయి. ఉత్తర, దక్షిణం అన్న తేడా లేకుండా ఎండలు మండుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కంటే 3, 4 డిగ్రీలు అధికంగా నమోదవుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎండ తీవ్రతకు తోడు కొన్నిరోజులుగా వడగాలులు కూడా వీస్తుండడంతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు లోనవుతున్నారు. మండుతున్న ఎండల బారి నుంచి తప్పించుకొని ప్రచారం చేయడం కష్టతరం అవుతోందని అభ్యర్థులతో పాటు వారి అనుచరులు కూడా వాపోతున్నారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 10లోపు ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించు కుంటున్నారు.అయితే, నిర్ణీత సమయం పెట్టుకొని ప్రచారం నిర్వహించడం ద్వారా ఆశించిన ఓట్లు వస్తాయో లేదోనని అభ్యర్థులు గుబులు చెందుతున్నారు. నిప్పులు కక్కుతున్న భానుడి బారి నుంచి నుంచి తప్పించు కొని ప్రచారం నిర్వహించడం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియాపై ఆధారపడుతున్నారు. వేడి తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో సుడిగాలి పర్యటన చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో చేసిన ప్రచారాన్ని పార్టీలతోపాటు తాము సొంతంగా ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా టీమ్‌ల ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపుతు న్నారు. పోలింగ్ జరిగే వరకు పోటీలో ఉండే అభ్యర్థులు అగ్ని పరీక్షను ఎదుర్కోక తప్పేలా లేదు. దీనికి ప్రత్యమ్నాయం కూడా లేదనే చెప్పాలి. ఎండలని చెప్పి ఇంట్లో ఉంటే ఓటర్లు పట్టించుకోరు. ఇటీవల జనసేన నేత పవన్ కళ్యాణ్ ఎండల్లో తిరిగి తీవ్ర జ్వరానికి గురయ్యారు. కొన్నిరోజులు విశ్రాంతి తీసుకు న్నాక మళ్లీ ప్రచారంలోకి దిగారు. పార్లమెంట్ ఎన్నికల్లో తలపడుతున్న ఈ ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వాన్ని ప్రారంభించి, స్పీడ్ పెంచారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు గెల్చుకుని కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకోవడంతో ఆ పార్టీలో జోష్ కనిపిస్తున్నది. ఇదే ఊపును పార్లమెంట్ ఎన్నికల్లో కొనసాగించాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతున్నది. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించి క్షేత్రస్థాయిలో పర్యటనలు సాగిస్తున్నది. ఇకపోతే అనేకానేక సమస్యలు ఆయా పార్టీల ముందున్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య, విపరీతంగా పెరుగుతున్న ధరల ప్రభావం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కనిపించబోతున్నదనే చెప్పాలి. బీజేపీ విజయావకాశాలపై ఈ రెండు అంశాలు గట్టిగానే దెబ్బతీస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి ప్రధానంగా యువత నిరుద్యోగ సమస్యలను పరిగణనలోకి తీసుకుంటారని తెల్లమవుతోంది. ధరల పెరుగుదల అంశం ముఖ్యమైనదని గృహిణులు పేర్కొంటున్నారు. అంటే, మొత్తం ఓటర్లలో దాదాపు 50 శాతం మంది ఈ రెండు అంశాల ఆధారంగానే ఓటు వేయబోతున్నారని ఈ సర్వే పేర్కొన్నది. పదేండ్లుగా కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి నిరుద్యోగం, ధరల పెరుగుదల అంశాలపై పెద్దగా స్పందించడం లేదు. ఈ రెండు విషయాల్లో ఓటర్ల అసంతృప్తి బీజేపీకి ఇబ్బందికరంగా మారవచ్చు. ధరల పెరుగుదలకు కేంద్రమే కారణమని 26 శాతం మంది భావిస్తుండగా, 12 శాతం మంది మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే కారణంగా చెప్తున్నారు. 56 శాతం మంది రెండూ కారణమంటున్నారు. ఇకపోతే అభివృద్ధిని ప్రధాన అంశంగా పరిగణించి ఓటు వేస్తామని కొంతమంది అభిప్రాయపడ్డారు. గత ఐదేండ్లలో అభివృద్ధి ఎలా జరిగిందని గమనించి ఓటేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం అసలు అభివృద్ధి జరగలేదని పేర్కొంటున్నారు. అయితే తమ విధానాలే తమకు ఓట్లు కురిపిస్తుందని బీజేపీ ఎంతగానో ఆశలు పెట్టుకున్నది. అయోధ్యలో రామమందిర నిర్మాణం అంశాన్ని ఓటు వేయడానికి ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తోంది. మొత్తంగా ఈ ఎండల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చారా లేదా అన్నది కూడా చర్చగా మారుతోంది. ఈ క్రమంలో ఎండాకాం ఎన్నికలు అందరికీ ఇబ్బందిగానే పరిణమించాయి.

# పట్టుకోసం బీఆర్ఎస్.. ప్రతిష్ట కోసం బీజేపీ

- నగరపరిధిలో పార్లమెంట్ సీట్లపై గురి
- నగరంలో పాగా వేయాలన్న ఆలోచనలో రేవంత్
- మూడు సీట్లను గెల్చుకోవడంపై మూడు పార్టీల దృష్టి



హైదరాబాద్,నేటిధాత్రి:
మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో బిఆర్ఎస్ అత్యధిక సీట్లను సాధించింది. ఈ క్రమంలో పార్లమెంటులో తమదే విజయం అన్న ధీమాలో ఉంది. అధికార కాంగ్రెస్ కూడా పావులు కదుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో నేతలను పార్టీలో చేర్చుకుంది. ఈ క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌లు కూడా ఆయా స్థానాల్లో పట్టు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్నాయి. నగరంతో పాటు, రంగారెడ్డి పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాలకు అబ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచింది. సికింద్రాబాద్‌లో ప్రకటించినా దానం నాగేందర్ ప్రచారాన్ని ముమ్మరం చేయడం లేదు. ఆయన అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి అనుమానం ఉ ఒడడమే ఇందుకు కారణం. అక్కడ అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క స్థానం గెలువలేకపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 16, బీజేపీ ఒకటి, ఎంఐఎం 7 స్థానాలను దక్కించుకున్నాయి. గ్రేటర్‌లో పట్టు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ తాజా పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాలను కైవసం
చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకనుగుణంగా ఆయా సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో మెజార్టీ సీట్లను పొందిన తాము పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పైచేయి సాధిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉండగా, దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్నందున ఆ మూడు స్థానాలతోపాటు ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటును కూడా కైవసం చేసుకుంటామని కాషాయ నేతలు ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, పాగా వేయాలని బిజెపి తహతహ లాడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలంపార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. తనకు ఉన్న పరిచయాలను వినియోగించు కుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటి నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట ఎక్కువగా కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు ప్రచారం నిర్వహిస్తూనే నేరుగా కలుస్తూ..ఓటర్లను ఆకర్శిస్తున్నారు. ఈసారి ఎంపీగా గెలువాలనే లక్ష్యంతో ఈటల రాజేందర్ ఆయన కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు. మొదటి జాబితాలోనే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మాధవీ లత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన ప్రచార జోరును పెంచారు. అప్పటికే ఆమె గత కొంతకాలంగా లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో పలు సేవా, ఆరోగ్య, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గంలో పట్టు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమెను బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఇక అప్పటినుంచి చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, చార్మినార్, గోషామహల్ కార్వాన్, మలక్‌పేట నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తున్నారు. మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఆమె కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మజ్లిస్ హయాంలో అభివృద్ధి లేదని, పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆమె ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కంటే ఈ సారి హైదరాబాద్‌లో బీజేపీ, మజ్లిస్ మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# మానుకోటలో పాగా వేసేదెవరో

- ముగ్గురూ పాత కాపులే కావడంతో ఆసక్తి
- తమను విస్మరించారన్న కోపంలో ఆదివాసీలు



మహబూబాబాద్,నేటిధాత్రి:
మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్‌టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ముగ్గురు కూడా నియోజకవర్గానికి పాత కాపులే కావడంతో పోటీ ఆసక్తి గొల్పుతున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది. అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న తమను పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదంటూ ఆదివాసీలు ఆందోళన చేపడుతున్నారు. మూడు ప్రధాన పార్టీలు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్లు కట్టబెట్టాయని ఆరోపిస్తున్నారు. ఈసారి తాము ఎన్నికల బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఈ పరిణామం రాజకీయ పార్టీలను కలవరపరుస్తున్నది. నియోజకవర్గం లో దాదాపుగా నాలుగు లక్షల ఓట్లు ఆదివాసీలవే ఉంటాయని చె బుతున్నారు. ఇప్పటికే కొందరు ఆదివాసీ నేతలు ఎన్నికల రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో మద్దతు కూడగడుతున్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబం ధం లేకుండా ఎన్నికల బరిలో దిగుతామని చెబుతున్నారు. ఆదివాసీలు తెరమీదకు రావడంతో పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాల్సి ఉంది. 2009, 2014, 2019లో మూడుసార్లు జ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కోసారి ఎన్నికయ్యా రు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థిత్వాలు తేలడంతో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు అసెంబ్లీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ జెండా పాతింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. హబూబాబాద్ పార్లమెంటుకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. కేంద్రంలో ఏర్పడ్డ యుపిఎ-2 లో బలరాం నాయక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాం గ్రెస్ ద్వారా తెలంగాణ కోసం ఉద్యమించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన త ర్వాత తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ విజయం దక్కించుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై టిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతా రాం నాయక్ విజయం సాధించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపి సీతారాం నాయక్‌ను కాదని, టిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను అధిష్ఠానం బరిలోకి దించింది. అప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ హవా ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఆమె విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి కవిత, బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మూడు ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు వ్యక్తులే ఈసారి మళ్లీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత కూడా తన ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ నుంచి నేతలు ఫిరాయిస్తున్నా కేడర్‌తో మమేకం అవుతున్నారు. బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కూడా పార్టీ శ్రేణులు కలుపుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు. ముగ్గరికి కూడా నియోజకవర్గంలో పట్టు ఉన్నప్పటికీ ఎవరికి వారే తమ పట్టును మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా? ఇంకొకరేమో బలీయమైన కేడర్ ఉందనే నమ్మకంతో ధీమాతో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలో ఆరుచోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇది కూడా తనకు ప్లస్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సీతా రాం నాయక్ మాత్రం ప్రధాని మోడీ హవాను నమ్ముకున్నారు. గతంలో టిఆర్ఎస్ ఎంపిగా పనిచేసినందున అప్పటి కేడర్ కూడా తనకు ఈ ఎన్నికల్లో సహకరిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నందున లాభిస్తుందని బిజెపి అంచనా వేస్తున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మాత్రం క్షేత్ర స్థాయిలో బలంగా ఉన్న కేడర్‌ను నమ్ముకుంటున్నది.

# సెల్‌ఫోన్ గొడవలు

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య | తండ్రిని హత్యచేసిన తనయుడు

మంచిర్యాల,నేటిధాత్రి:
సెల్‌ఫోన్ గొడవులు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. సెల్‌ఫోన్ రిపేరు చేయించలేదని ఓ యువతి ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ గొడవలో ఓ యువకుడు తండ్రినే హతమార్చాడు. ఈ రెండు విషాద ఘటనలు మంచిర్యాల జిల్లాలోనే జరగడం విశేషం. ఇక వివరాల్లోకి వెళితే ..సెల్‌ఫోన్ బాగు చేయించలేదని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ప్యాగ సారక్క, స్వామి దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. అయితే కూతురు సాయిసుమా(19) సెల్ ఫోన్ బాగు చేయించమని తల్లిదండ్రులను అడిగింది. దీంతో తరచూ సెల్‌ఫోన్ పాడు చేస్తున్నావని తల్లి మందలించింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవని, కొద్ది రోజుల తర్వాత బాగు చేయిస్తామని చెప్పింది. అన్న అడిగితే బాగు చేయిస్తారు కానీ తాను అడిగితే మాత్రం ఏమీ చెయ్యరు అంటూ సాయిషుమా మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిసుమా మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుంటే మంచిర్యాలజిల్లాలో దారుణం చోటు చేసుకుంది. సెల్‌ఫోన్ గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలి తీతీసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని రామకృష్ణాపూర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత కార్మికుడు రాయమల్లుకు(62) రాకేష్ అనే కుమారుడు ఉన్నాడు. సెల్‌ఫోన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో ఆవేశానికి గురైన రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలిబండతో కొట్టి హతమార్చాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# ధాన్యం కొనుగోళ్లలో దళారుల పాత్ర

- సకాలంలో సేకరించలేక పోతున్న ప్రభుత్వం
- త్వరగా అమ్ముకునే యత్నాల్లో రైతులు

నిజామాబాద్,నేటిధాత్రి:
తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్న వేళ దళారులు వారిని మోసం చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం కనిపిస్తుంది. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఇటీవల జనగామ ఘటనలో విషయాలు బయటకు పొక్కినా ఏటా జరిగే తంతు ఇదే. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. ఈ యేడు జొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఇప్పటికే జొన్న పంట చేతికి వచ్చినా.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. ఇప్పటికే శనగ పంట కొనుగోళ్లను అర్థాంతరంగానే నిలిపివేయడంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని,అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ధాన్యం సేకరణలో లోపించిన స్పష్టత



## కేంద్రం ప్పదాటు వ్యవహారాలతో రైతులకు నష్టం

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
ధాన్యం కొనుగోళ్లో కేంద్ర,రాష్ట్రాల మద్య సమన్వయం లేకపోవడంతో పాటు, స్పష్టమైన విధానం కూడా లేదు. దీంతో ఏటా రైతులు పంటలు అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సులభతరం చేసే ప్రయత్నాలు జరగడం లేదు. బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోంది. ఇన్నాళ్లూ ఏటా యాసంగిలో పండిన పంటను బాయిల్డ్ రైస్‌గా మార్చి ఎఫ్‌సీఐకి అప్పగిస్తోంది. అదే పంజాబ్ అయితే ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే వరి పండించి బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నది. రబీలో గోధుమలను పండిస్తోంది. పంజాబ్ నుంచి కేంద్రం బాయిల్డ్ రైస్ తీసుకోవడం లేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు ధాన్యం సేకరిస్తోంది. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. తెలంగాణ నుంచి రా రైస్ మాత్రమే సేకరిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి అంగీక రించి ఒప్పందంపై సంతకం కూడా చేసింది ఈ క్రమంలో ఇప్పుడు బాయిల్డ్ రైస్ సేకరించే అవకావం లేదని కేంద్రం స్పష్టం చేసింది. దీనికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి గతంలోనే లేఖను అందచేసింది. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి.

# మద్యంమత్తులో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

సంగారెడ్డి,నేటిధాత్రి:
సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

# నాడు కన్నబిడ్డలను హతమార్చి.. నేడు ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య

మహబూబాబాద్,నేటిధాత్రి:
గత నెలలో తమ కుమార్తెలను హతమార్చిన తల్లిదండ్రులు ఉరి వేసుకుని ఆత్మహత్యకుపాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని అంకన్నగూడేనికి చెందిన పి.అనిల్(26), దేవి (22).. గ్రామానికి సమీపంలోని అడవిలో ఉరి వేసుకున్నారు. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గత నెల 10న తమ కుమార్తెలు లోహిత (2), జస్విత(1)కు పాలలో విషం కలిపి హత్య చేశారని వారిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పోలీసులు వీరిద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంకన్న గూడెం సమీపంలోని అడవిలో వీరిద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్థ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!


బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉ ంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉ ండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాక్‌రెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.


# సినిధాత్రి

# విశ్వక్ సేన్ గామి ఓటీటీ ఎంట్రీ.. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం ఇదే..!




టాలీవుడ్ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో ఒకరు విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన మాస్ కా దాస్ ఇటీవలే లాంగ్ టైం పెండింగ్ ప్రాజెక్ట్ గామి ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడని తెలిసిందే. అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్‌గా యూనిక్ స్టోరీ టెల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రానికి విద్యాధర్ దర్శకత్వం వహించాడు. ఆరేండ్ల క్రితం విశ్వక్‌సేన్ లీడ్ రోల్‌లో షూటింగ్ మొదలుపెట్టిన ఈ చిత్రం ఎన్నో అడ్డంకుల మధ్య వాయిదాలు పడుతూ ఈ ఏడాది మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన మూడు రోజుల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ.20.3 కోట్లు వసూళ్లు రాబట్టి లాభాల వర్షం కురిపించి.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్యా.. బుల్లెట్టు దిగిందా..? లేదా..? అనే డైలాగ్ అప్లై చేశాడు విశ్వక్‌సేన్. థియేటర్లలో అద్భుతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ చిత్రం ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. థియేటర్‌లో మిస్సయిన వారి కోసం గామి నేటి నుంచి జీ5లో అందుబాటులోకి వచ్చింది. గామి ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ అఘోరాగా కనిపించగా.. చాందినీ చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. గామి ట్రైలర్, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై క్యూరియాసిటీ పెండచంలో కీ రోల్ పోషించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా ఇతర కీలక పాత్రల్లో నటించారు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

## బ్యాట్‌తో కార్తికేయ పరుగులు భజే వాయు వేగం ఫస్ట్ లుక్



ఎఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ ముబారక్ చెబుతూ.. కార్తికేయ 8 అప్‌డేట్ అందించాడని తెలిసిందే. డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఫైనల్ చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## క్రేజీ టాక్ విజయ్, వెంకట్ ప్రభు వాయిస్‌తో సాంగ్..!



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి దళపతి 68 . వెంకట్ ప్రభు డైరెక్ట్ చేస్త్తున్న ఈ మూవీకి టైటిల్‌ను ఫైనల్ చేశారు. ఏప్రిల్ నెల ఎక్జయిటింగ్ అప్‌డేట్స్ రాబోతున్నట్టు ఇప్పటికే అప్‌డేట్స్ నెట్టింట ఓ వార్త వైరల్ అవుతోంది. తాజాగా నేడే ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందన్న వార్త మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. ఈ పెప్పీ పార్టీ సాంగ్‌కు యువన్ శంకర్ రాజా కంపోజ్ చేయగా.. ఈ పాటకు విజయ్, వెంకట్ ప్రభు గాత్రం అందించారని టాక్. ఇదే నిజమైతే దళపతి విజయ్ అభిమానులకు మాత్రం విజువల్ ఫీస్ట్ పక్కా అని చెప్పొచ్చు. %ఝష్ట్రవ +ూూు% నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన స్టిల్స్‌లో విజయ్ ఓ వైపు ఓల్డ్ మ్యాన్‌గా, మరోవైపు యంగ్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ మరో కీ రోల్‌లో నటిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ మూవీకి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. విజయ్ దీంతోపాటు హెచ్ వినోథ్ దర్శకత్వంలో దళపతి 69కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలపై త్వరలోనే క్లారిటీ రానుంది.

## బాలీవుడ్‌లో అందుకే పెళ్లిళ్లు చేసుకుంటారు నోరాఫతేహి సెన్సేషనల్ కామెంట్స్



బాలీవుడ్ లో అందం, అభినయంతో కిక్కెక్కించే డ్యాన్సింగ్ క్వీన్స్ జాబితాలో టాప్‌లో ఉంటుంది నోరా ఫతేహి బాహుబలి ఫస్ట్ పార్టులో మనోహరి సాంగ్‌లో మెరిసి తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. ఆ తర్వాత లోఫర్, ఊపిరిలో స్పెషల్ సాంగ్స్‌లో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వరుణ్ తేజ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ మట్కాలో నటిస్తోంది. స్పెషల్ సాంగ్స్‌తో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఈ భామ కొంతమంది హిందీ యాక్టర్ల పెళ్లిళ్ల గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి మాట్లాడుతూ.. కొంతమంది హిందీ యాక్టర్లు కేవలం బాలీవుడ్‌లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకునేందుకే పెళ్లిళ్లు చేసుకుంటారంది. కపుల్ మధ్య ప్రేమ లాంటిదేమి ఉండదు. తమ కెరీర్‌లో ముందుకెళ్లడానికి, వారి నెట్‌వర్క్‌ను పెంచుకునేందుకు కపుల్ వారి ప్రయాణాన్ని కొనసాగిస్తారు. నా ఇండస్ట్రీలో ఇది చూశా. కొందమంది జనాలు పలుకుబడి కోసం పెళ్లి చేసుకుంటారు. కొందరు నటీనటులు తమ భార్యలు లేదా భర్తలను తమ తమ సర్కిల్స్‌లో, డబ్బు, పరపతి కోసం నెట్‌వర్క్ పెంచుకునేందుకు వాడుకుంటారంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేసి హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. ఇటీవలే ముంబై ఎయిర్‌పోర్టులో బ్లూ షర్ట్, ప్యాంట్‌లో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకుని ఎయిర్‌పోర్టులోకి ఎంట్రీ ఇవ్వగా%శొా% నోరా ఫతేహిని తమ తమ కెమెరాల్లో బంధించేందుకు పోటీపడ్డారు. ఇప్పటికే ఈ వీడియో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో వరల్డ్ క్లాస్ సాంగ్ క్రేజీ అప్‌డేట్ వివరాలివే



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వార్ 2 తారక్ ఈ సినిమాతో హిందీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. వార్ 2 షూట్ కోసం తారక్ ముంబైలో ల్యాండ్ అవగా.. తారక్ తన హెయిర్‌స్టైల్‌ను కవర్ చేస్తూ టోపీని పెట్టుకున్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చే మాస్ సాంగ్‌ను షూట్ చేయబోతున్నారట. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన స్పెషల్ సాంగ్ త్వరలోనే షూట్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ మాస్ డ్యాన్సర్లు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్‌ను ప్లాన్ చేశాడట. వార్ ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారని తెలిసిందే. ఈ సారి వార్ 2లో రాబోయే పాట నెక్స్ లెవల్‌లో ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. వార్ 2 %=ఖీ రాజూం ఖఅఅజవతీంవ% బ్యానర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడని ఇన్‌సైడ్ టాక్. వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని తెలుస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. %=ఖీ రాజూం ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు వార్ 2 కావడం విశేషం.

## రవితేజ హీరోయిన్‌కు అప్పుడే మరో ఛాన్స్..!



భాగ్య శ్రీ బోర్సే తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడీ పేరు తెగ మార్మోగిపోతుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ ప్రస్తుతం రవితేజ నటిస్తోన్న మిస్టర్ బచ్చన్ లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కాగా భాగ్యశ్రీ బోర్సే తొలి సినిమా సెట్స్‌పై ఉండగానే గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతున్న 12లో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని అప్‌డేట్ కూడా వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త లైమ్ లైట్‌లోకి వచ్చింది. భాగ్యశ్రీ బోర్సే న్యాచురల్ స్టార్ నాని కొత్త సినిమాలో కనిపించబోతుందట. సుజిత్ డైరెక్ట్ చేయబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం భాగ్యశ్రీ బోర్సేతో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్న వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. మరి ఈ బ్యూటీ నానితో కలిసి నటించే ఛాన్స్ కొట్టేస్తుందా..? లేదా..? అనేది చూడాలి. ఒకవేళ ఈ మూవీ ఒకే అయితే భాగ్యశ్రీ కెరీర్‌కు మాత్రం బాగా కలిసి రావడం ఖాయమని అంటున్నారు మూవీ లవర్స్.

## అవకాశాలను సృష్టించుకోవాలి



వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలు చేస్తూ హిందీ చిత్రసీమలో ప్రత్యేకతను చాటుకుంటున్నది కృతిసనన్. ఇటీవల విడుదలైన 'ది క్రూ' చిత్రంతో ఈ భామ మంచి విజయాన్ని దక్కించుకుంది. ఆమె నటిస్తూ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన 'దో పత్తి' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా నిర్మాతగా తన అనుభవాలను పంచుకుంది కృతిసనన్. సినీ రంగంలోకి అడుగుపెట్టినప్పుడే ఏదో ఒక రోజు నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నానని చెప్పిందీ భామ. సినీ రంగంలో అవకాశాలు ఎవరూ ఇవ్వరని, మనమే సృష్టించుకోవాలని సలహా ఇచ్చింది. "మిమి' సినిమా షూటింగ్ టైమ్‌లోనే 'దో పత్తి' స్క్రిప్ట్ విన్నా. మిస్టరీ థ్రిల్లర్ కథాంశంతో అద్భుతంగా అనిపించింది. నా హృదయానికి ఎంతో దగ్గరైంది. కథలో నేనే కొన్ని మార్పులను సూచించాను. సినీ రంగం సృజనాత్మకతతో కూడుకున్నది. ఇక్కడ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి. అవకాశాలను కూడా మనమే సృష్టించుకోవాలి' అని కృతిసనన్ చెప్పింది. తాను కామెడీ సినిమాలను బాగా ఇష్టపడతానని, అలాగే ఓ స్వచ్ఛమైన ప్రేమకథలో నటించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని కృతిసనన్ పేర్కొంది.

# కలుషిత నీటితో జాగ్రత్త.. వాంతులు, విరేచనాలపై నిర్లక్ష్యం వద్దు

♦ బెంగళూరులో కలరా వ్యాప్తి
♦ వైద్యనిపుణుల సూచన



**దేస్క్, నేటిధాత్రి:**
సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): వేసవి కావడంతో ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో చాలా ప్రాంతాల్లో తాగునీరు లభించకపోవడంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్‌పై ఆధారపడుతున్నారు. అయితే, నగరంలో జలమండలి పరిధిలో సరఫరా అయ్యే నీటి నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు లేకపోయినప్పటికీ, ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ క్యాన్‌ల ద్వారా సరఫరా చేసే నీటి నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆ నీటిని తాగే ప్రజల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. మూడు నాలుగు రోజుల కిందట బెంగళూరులో కలుషిత నీరు తాగడం వల్ల స్థానికంగా కొంతమంది కలరా వ్యాధి బారిన పడినట్లు వార్తలొచ్చిన విషయం తెలిసిందే. దీంతో ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్ క్యాన్‌లపై ఆధారపడి ఉన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కొంత మంది ప్రైవేటు ట్యాంకర్ల నిర్వాహకులు నీటి నాణ్యతపై ఎలాంటి శ్రద్ధ వహించకుండా ప్రజల డిమాండ్ మేరకు బోర్ల నుంచి నీటిని నింపి సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. అదే తరహాలో మినరల్ వాటర్ క్యాన్‌లు విక్రయించే వారు సైతం నీటి నాణ్యత విషయంలో ఎలాంటి ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు ప్రైవేటు వాటర్ ట్యాంకర్ల విషయంలో, ఇటు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుల విషయంలోనూ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో బెంగళూరు పరిస్థితులు తలెత్తే ప్రమాదం లేకపోలేదని ప్రజలు వాపోతున్నారు.

### ఆ నీటితో జాగ్రత్త..!

సాధ్యమైనంత వరకు ప్రభుత్వం సరఫరా చేసే నీటిని మాత్రమే తాగడం మంచిదని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ నీటి సరఫరా లేని వారు ప్రైవేటు ట్యాంకర్లు, మినరల్ వాటర్‌పై ఆధారపడటం సహజం. అయితే, ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ట్యాంకర్లు, మినరల్ వాటర్ ప్లాంట్ల నుంచి మాత్రమే నీటిని కొనుగోలు చేయడం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. సాధ్యమైనంత వరకు బయటి నుంచి కొనుగోలు చేసే నీటిని కాచి, చల్లార్చి తాగడం ఆరోగ్యానికి మంచిదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

### జ్యూస్‌లు, చల్లటి పానియాలతో..

మండు వేసవిలో దాహార్తిని తీర్చుకోవడానికి చాలా మంది రోడ్లపై విక్రయించే చల్లటి పానియాలు, పండ్లరసాలు వంటి వాటిని ఎక్కువగా తాగుతుంటారు. అయితే, వీటిని తయారు చేసే క్రమంలో వినియోగించే నీరు కలుషితమైతే డయేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిశుభ్రత లేని చోట పానియాలు, జ్యూస్‌లు తాగవద్దని సూచిస్తున్నారు. అంతే కాకుండా.. రోడ్లపై విక్రయించే పానీపూరి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, పానీపూరిలో వినియోగించే మసాలా నీటి వల్ల చాలా మంది డయేరియాకు గురైన సందర్భాలు ఉన్నట్లు ఉస్మానియా వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిశుభ్రత, స్వచ్ఛత లేనిచోట ఎలాంటి ఆహార పదార్థాలు, పానియాలు తీసుకోవద్దని సూచిస్తున్నారు.

### పరిశుభ్రత పాటించాలి

**డాక్టర్ కొండల్‌రెడ్డి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, ఫీవర్ హాస్పిటల్**

కలుషిత నీటి వల్ల డయేరియా వంటివి వస్తుంటాయి. అందుకని ప్రజలు తాగునీటి విషయంలో జాగ్రత్త వహించాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛమైన నీటినే తాగాలి. తాగునీరు కలుషితం కాకుండా శుభ్రత పాటించాలి. బయట పానియాలు, జ్యూస్‌లు, కూల్‌డ్రింక్స్ వంటి వాటికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు, మజ్జిగ వంటివి తీసుకోవడం ఉత్తమం. వాంతులు, విరేచనాలు వంటివి జరిగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. కలరా/డయేరియా వంటివి పెద్ద ప్రమాదకరమైన వ్యాధులేమి కాదు. సకాలంలో ట్రీట్‌మెంట్ అందించి పూర్తిగా నయం చేయవచ్చు. సకాలంలో సరైన వైద్యం తీసుకోకపోతే.. రోగి డీహైడ్రేషన్‌కు గురై, ప్రాణాంతకం కావచ్చు. అందుకని వాంతులు, విరేచనాలు జరిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రోగికి మధ్యలో కొబ్బరి బొండా, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తరచూ ఇస్తూ ఉండాలి. దీని వల్ల రోగి డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడవచ్చు.

# గుల్లకోటలో రెండు బోర్లు వేయించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్!!!

**ఎండపల్లి, నేటిధాత్రి:**
నీటి సమస్య పరిష్కారం కొరకు తన సొంత నిధులతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెండు బోర్లు వేయించారు,ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో మున్నయ్య పల్లె,మరియు పద్మశాలి వాడలో ఉన్న నీటి సమస్యను గుర్తించి,గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన పార్టీ శ్రేణులు, నీటి సమస్యను గుర్తించి ఇట్టి నీటి సమస్యను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగొని సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే రెండు బోర్లు వేయించడం జరిగింది,, సమస్య ఉందని చెప్పగానే వెంటనే పరోక్షంగా



ప్రత్యక్షంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, సీనియర్ నాయకులు గొల్లపల్లి మల్లేశం, శంకరయ్య గౌడ్ ,యూత్ అధ్యక్షులు గోనె సురేష్, నాయకులు గోనె సంతోష్ గుండ మహేష్ కడమండ ప్రేమ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు


# రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

♦ పోలీస్ వారికి రైతులు సహకరించాల్నిఎస్సై శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట, నేటిధాత్రి:**
మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరు కాలం పండించిన వరి ధాన్యం మొక్కజొన్న గింజల కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రామాదాలకు కారణం కాకూడదని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి బుధవారం మీడియా సమావేశంలో అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు రోడ్డుపై ధాన్యం గాని మొక్కజొన్న గింజలు గాని అరోబోయారదని హెచ్చరించారు. వాహన దారులు కొన్ని సందర్భాల్లో చుసుకొక ధాన్యం కుప్పల పై వాహనం నడిపే ప్రమాదం జరిగే అవకాశలు అధికంగా ఉన్నాయన్నారు. రాత్రీ వేలల్లో వాహన దారులు ఆ ధాన్యం కుప్పలను గ్రహించలేరు. కాబట్టి రైతులేవ్వరు కూడా రోడ్డు పై వరి ధాన్యాన్ని అరోబోయవద్దని కోరారు. తమ ప్రాణాలను నమ్ముకొని వారి కుటుంబాలు ఉంటాయన్నారు. ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.



# నగ్న మెసేజ్‌లు ఇన్‌స్టాలో కొత్తగా బ్లర్ ఫీచర్



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఇన్‌స్టాగ్రామ్ ఇప్పుడో పాపులర్ యాప్. దాంట్లో రీల్స్ చూస్తూ ఈజీగా కాలం గడిపేస్తున్నారు జనం. అయితే కొన్ని అసభ్యకర వీడియోలు యువతను ఇబ్బందిపెడుతున్నాయి. లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు సోషల్ మీడియా కంపెనీ ఇన్‌స్టాగ్రామ్ ఇప్పుడో కొత్త ఫీచర్‌ను ప్రారంభిం చనున్నది. డైరెక్ట్‌గా వచ్చే మెసేజ్‌ల్లో ఉన్న నగ్న ఇమేజ్‌లు లేదా వీడియోలకు బ్లర్ ఫీచర్‌ను జోడిస్తున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ చెప్పింది. తన బ్లాగ్‌పోస్టులో ఈ విషయాన్ని కంపెనీ వెల్లడించింది. ఇమేజ్ అబ్యూజ్, సెక్సువల్ స్కామ్‌ల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ కొత్త తరహా ఫీచర్‌ను డెవలప్ చేస్తున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ తెలిపింది. యువతను క్రిమినల్స్ టార్గెట్ చేయకుండా ఉండేందుకు ఆ ఫీచర్ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# రైతన్న గోస.?

**కొల్చారం, ( మెదక్ )నేటిధాత్రి:**
పొద్దు పొడిచిన నుండి పొద్దుగుకే దాకా రైతు పడుతున్న పాట్లు ఏమని చెప్పను ? నీరులేక పంట పండక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వున్న గోడు ఏమని చెప్పను? పంటకోసం అప్పులు చేసి తిప్పలు పడుతున్న రైతు బాధ ఏమని చెప్పను? గరళాన్ని మింగి గగనాన చేరుతున్న రైతుల గాథలు ఏమని చెప్పను? చెట్టుకొమ్మలకు వేలాడుతున్న రైతు గోశ ఏమని చెప్పను? పట్టేడన్నం కోసం పడిగాపులు కాస్తున్న రైతు వ్యధ ఏమని చెప్పను? పంట పండించడం మానేస్తే దేశం అంధకారంలోకి వెళ్తుంది అని చెప్పనా..! దేశానికే వెన్నెముక అయిన రైతుల ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి అని చెప్పనా..! అతను చేస్తున్న సేవకి ఆ పుడమితల్లి గర్భంలోచేరదీసుకుంటుంది అని చెప్పనా..! జీవిత కాలం వ్యవసాయం అనే ఊభిలో పడ్డ రైతు త్యాగం అని చెప్పనా..! పంట పంటకు అప్పులపాలైన వ్యవసాయం విడువని రైతు ధైర్యం అని చెప్పనా..! ఏమని చెప్పను రైతుల గుండెలు బరువెక్కాయని చెప్పనా..! ఏమని చెప్పను నేనూ ఒక రైతు కొడుకునే అని గర్వంగా చెప్పనా..! ఏమని చెప్పను ఏమని చెప్పను ఇంకేమని చెప్పను..!

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలి

♦ అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ....
♦ గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూడాలి...
♦ అధికారులకు ఆదేశాలు జారీచేసిన అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు.



**కొల్చారం, (మెదక్), నేటిధాత్రి:**
శుక్రవారం రోజున క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హవేలీ ఘన్పూర్ మండల్ బూరుగుపల్లి , వాడి, రాజిపేట, కొత్తపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి ముందుగా గ్రామాల్లో తాగునీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా నీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో కొనుగోలు రైతులకు అందుబాటులోకి వచ్చాయని జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆరోపణలు రాకుండా రైతుల నుండి సమయానికి కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వరిధాన్యం కోతకు వచ్చినందున ఆయా ప్రాంతాల్లో రైతుల నుండి వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 శాతం తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు నాణ్యత గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినంతగా టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాలుపంచుకొనే అధికారులందరూ అప్రమత్తంగా ఉండి కొనుగోలుకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఒకవేళ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్య తలెత్తితే వెంటనే తెలియ చేయాలని ఆదేశించారు. వరిధాన్యం కొనుగోలు బాధ్యత సంబంధిత శాఖలదేనని వివరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, ఫ్యాక్స్ సీఈవో సాయి, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధమేఘాలు

**జెరూసలెం, నేటిధాత్రి:**
పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం విస్తరించే ప్రమాదం కనిపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితిల్లో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తప్పదేమోనన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. గాజాలో తమ భద్రతా దళాలు ఆపరేషన్ కొనసాగిస్తున్న వేళ ఇలాంటి దృశ్యాలు మరోచోట కూడా చూడటానికి తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రకటించడంతో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తప్పదంటూ సంకేతాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 1న సిరియాలోని కాన్సులేట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వాయు సేన దాడిలో ఇరాన్‌కు చెందిన టాప్ మిలటరీ జనరల్‌తో పాటు ఆరుగురు అధికారులు మరణించారు. దీంతో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త



పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ యుద్ధ భయంతో టెహ్రాన్‌కు ఈ నెల 13 వరకు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు జర్మనీ ఎయిర్‌లైన్స్ లుఫ్తాన్సా ప్రకటించింది. ఇజ్రాయెల్, లెబనాన్, పాలస్తీనియన్ వంటి పశ్చిమాసియా ప్రాంతాలకు ప్రయాణించవద్దంటూ రష్యా విదేశాంగ శాఖ తన పౌరులకు సూచించింది.

# మంచు కరగడంతో రష్యాలో వరదలు

## వందేళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిన నీటి మట్టాలు



**దేస్క్, నేటిధాత్రి:**
గత కొన్ని రోజులుగా రష్యా ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వేగంగా కరుగుతున్న మంచు యూరప్‌లోని అతిపెద్ద నదుల్లో కొన్నింటిని ముంచెత్తింది దీంతో ఉరల్ పర్వతాల్లో రికార్డు స్థాయిలో నీటి స్థాయిలు పెరిగాయి. వరద ప్రవాహానికి పలు డ్యాములు కొట్టుకుపోయి ఆ నీరంతా నివాస ప్రాంతాల్లోకి పోటెత్తుతోంది. దీంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఉరల్ నది పరిసన ప్రాంతాలు సహా సైబీరియా, కజకిస్థాన్‌లోని చాలా ప్రాంతాలను వరద ముంచెత్తింది. సుమారు లక్ష మందికిపైగా ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కజకిస్థాన్ సరిహద్దులోని ఒరెన్‌బర్గ్ ప్రాంతం వరద ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నది. సుమారు 10 వేల ఇళ్లు నీటి ప్రవాహంలో మునిగిపోయాయి. మంచు కరగడం వల్ల సాధారణం కంటే అత్యధికంగా వరదలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. గత 100 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కొన్ని ప్రాంతాల్లో నీటి మట్టాలు వేగంగా పెరుగుతున్నట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఉరల్ నది మరింత ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని స్థానిక అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ఆ వేడికి మంచు కరగడంతో ఈ విపత్తు సంభవించినట్లు రష్యా అత్యవసర మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 39 ప్రాంతాల్లో 10,400 కంటే ఎక్కువ ఇళ్లు వరద ముంపునకు గురైనట్లు వెల్లడించింది.

# భారత్‌లో మాల్దీవులు రోడ్‌షోలు

♦ పర్యాటకులను మళ్లీ ఆకర్షించే యత్నం



**మాలే, నేటిధాత్రి:**
చైనా అనుకూల విధానాన్ని అవలంబిస్తూ భారత్‌తో కయ్యానికి దిగిన మాల్దీవులు ఇప్పుడు సమస్యలతో సతమతమవుతున్నది. పర్యాటక రంగమే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మాల్దీవులకు భారత్ నుంచి వెళ్లే పర్యాటకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందుకు గానూ భారత్‌లోని ముఖ్యమైన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించాలని మాల్దీవ్స్ అసోసియేషన్ ఆఫ్ ట్రావెల్ ఏజెంట్స్ అండ్ టూర్ ఆపరేటర్స్ భావిస్తున్నది. ఇందుకోసం భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నది.

# అక్రమ వలసలపై బ్రిటన్ ఉక్కుపాదం

## వీసా సోదాల్లో 12 మంది భారతీయుల అరెస్ట్

**లండన్, నేటిధాత్రి:**
బ్రిటన్‌లోని పరుపులు, కేక్ పరిశ్రమల్లో అక్రమంగా పనిచేస్తున్న 12 మంది భారతీయులను ఆ దేశ ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. వెస్ట్ మిడ్‌ల్యాండ్స్ ప్రాంతంలో నిర్వహించిన సోదాల్లో వీరిని అరెస్ట్ చేసినట్టు యూకే హోం శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. 'కేక్ ఫ్యాక్టరీలో అరెస్టయిన నలుగురు భారతీయులు వీసా నిబంధనలను ఉల్లంఘించారు. మొత్తం నిందితుల్లో నలుగురిని దేశం నుంచి బహిష్కరించడమా లేదా ఇండియాకు తిప్పి పంపడమా అనే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మిగతా 8 మందికి క్రమం తప్పకుండా హోం శాఖ ఆఫీసులో రిపోర్ట్ చేయాలనే నిబంధన మీద బెయిల్ ఇచ్చాం' అని హోం శాఖ తెలిపింది. భారతీయులతో అక్రమంగా పని చేయించుకుంటున్న ఫ్యాక్టరీలకు




జరిమానాలు విధిస్తామని అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధంగా పని చేయడం స్థానిక సమాజాలకు హాని కలిగిస్తుందని.. తాజా అరెస్టులు ఫ్యాక్టరీ యజమానులకు హెచ్చరికలు పంపుతాయని అధికారులు తెలిపారు. అక్రమ వలసదారులను అరికట్టాలని సునాక్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో విదేశీయులకు వీసా నిబంధనలు సైతం కఠినతరం చేశారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి

**వీణవంక, ( కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మద్ది శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతూ అతడు మృతి చెందగా ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్, కాసనగొట్టు కర్ణాకర్, కుమార్, కొండల్ రెడ్డి, అమ్ముల శ్రీనివాస్,రవి



తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగులు ఓటర్లే క(కా)దా.!

## అభ్యర్థులు, ఉద్యోగుల ఓట్ల అభ్యర్థన తప్పా!

## రూల్.నెం. 5..క్లాజ్ నెం.1(a) ప్రకారం రాజకీయాలలో సభ్యులు కావొద్దు... కార్యాచరణలో భాగంగా కావొచ్చు. అని స్పష్టంగా వుంది.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** ఈసారి జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు ఒక కొత్త ప్రశ్నను ముందుకు తీసుకొచ్చాయి. ఈ మధ్య ప్రభుత్వ ఉద్యోగులు, అభ్యర్ధి చేసే ప్రచారంలో వున్నారన్న కారణంగా కొంత మంది ఉద్యోగులపై వేటు పడిందన్న వార్తలు వచ్చాయి. అయితే ఇక్కడ ఎన్నికల వ్యవస్ధ మీద అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతుతున్నాయి. ఎన్నికల నియమాలు అభ్యర్ధులకు పూర్తి స్ధాయిలో అవగాహన లేక జరుగుతున్నాయా? ఉద్యోగ సంఘాలకు కూడా వాటిపై సరైన పట్టు లేకపోవడం మూలంగా జరుగుతున్నాయా? నిజంగా ఉద్యోగులు తప్పు చేశారా? ప్రచారంలో పాలు పంచుకున్నట్లు రుజువైందా? అన్న విషయాలపై కూడా ఉద్యోగ సంఘాల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఎన్నికలు జరుగుతున్న వేళ ఉద్యోగులంతా ఎన్నికల సంఘం ఆదీనంలోకి వెళ్తారు. ఇంతవరకు బాగానే వుంది. అయితే ఉద్యోగులంతా ఓటర్లే కదా? వారికి కూడా ఓటు హక్కు వుంటుంది కదా? వారు కూడా వారి వారి పరిదిలో ఎవరు పోటీ చేస్తున్నారన్న సంగతి తెలుసుకోవాల్సిన అవసరం లేదా? ఎన్నికల సంఘం చెప్పే సూచనలు కేవలం సామాన్యులకేనా? ఉద్యోగులకు కాదా? ఎన్నికలు సమీపిస్తున్న సందర్భాలలో ప్రజలు ఎలా ఓటు వేయాలి. ఎవరికి వేయాలి. నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. మంచి అభ్యర్ధిని ఎన్నుకోవాలి. ప్రలోభాలకు గురి కావొద్దు. అభ్యర్ధులు ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తారు..హామీలు ఇస్తారు. వాటిని నమ్మొద్దు. అంటూ సమాజంలో అనేక ప్రజా సంఘాలతో, కాలేజీలలో, యూనివర్సిటీలలో కూడా సదస్సులు ఏర్పాటు చేసి మరీ వివరిస్తుంటారు. ప్రజలను చైతన్యం చేస్తుంటారు. వివిధ ప్రచార సాధనాల ద్వారా ప్రకటనలు కూడా జారీ చేస్తారు. మరి ఇవన్నీ ఎన్నికల కమీషన్ చేయడంలో ఆంతర్యం కేవలం అభ్యర్ధుల ఎంపికలో ప్రజల జాగ్రత్తల కోసం, రేపటి దేశ భవిష్యతు కోసం. మరి అలాంటి ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగులు కూడా , ఓటును వినియోగించుకోవాల్సిన ఓటర్లే. మరి వారు కూడా తమ తమ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్ధులు ఎవరు? అన్నది తెలుసుకోవాల్సిన అవసరం వారికి కూడా వుంటుంది. వారు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకునే అవకాశం వుంటుంది.

### ఎన్నికల హడావుడి మొదలైన నాటి నుంచి అభ్యర్ధులు ప్రజలకు వద్దకు వస్తారు.

ఇళ్లిళ్లు తిరుగుతారు. అందులో ఉద్యోగులు కూడా వుంటారు. అభ్యర్ధులు కాలనీలలో ప్రచారం సాగిస్తుంటారు. ఆ సభలు జరుగుతున్న సమయంలో అటు వైపు ఉద్యోగులు వెళ్లకూడదన్న నియమాలున్నాయా? ఏ ఉద్యోగి అయినా అభ్యర్ధి తరుపున ప్రచారం చేయడం తప్పు. పది మంది ముందు ఉద్యోగి ఎన్నికల ప్రచారంలో పాలు పంచుకోవడం తప్పు. ప్రచార సాధనాల ద్వారా ఎన్నికల ప్రచారం సాగిస్తే తప్పు. అభ్యర్తి చెప్పే విషయాలను వినడం అన్నది వారికి వున్న ప్రాధమిక హక్కు. అభ్యర్థులు ప్రజల వద్దకు వచ్చి తానను ఎన్నుకుంటే మీ సమస్యలు తీరుస్తానంటూ ప్రజలను ఆకర్షిస్తుంటారు. అలాగే ఉద్యోగులకు కూడా అనేక సమస్యలుంటాయి. వాటిపై చట్ట సభల్లో ఉద్యోగుల తరుపున పోరాటం చేస్తానని చెప్పడానికి ఉద్యోగుల వద్దకు అభ్యర్ధి రావొద్దా? వారి సమస్యలు తీరొద్దా? మెదక్ పార్లమెంటు పరిదిలో జరిగిన సంఘటన ఇప్పుడు చర్చనీయాంశమైంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘమే ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా నిర్వహిస్తుంది. ఎమ్మెల్సీలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీలనీ ప్రత్యేకంగా వుంటాయి. వాళ్లు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన తర్వాత టీచర్లు విద్యా వ్యవస్థతోపాటు, ఉపాధ్యాయ సమస్యలను సాధించుకునేందుకు వీలైతుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ నిరుద్యోగులు సమస్యలు, ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తారు.

### టీచర్స్ ఎమ్మెల్సీలు, పట్టభద్రుల ఎమ్మెల్సీలు చేసే ప్రచారం అంతా స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, యూనివర్సిటీలలోనే వుంటుంది.

నిజానికి పని వేళలల్లో ఎవరూ ఓటు అడుక్కోవడానికి ఉద్యోగుల వద్దకు వెళ్లకూడదు. ఆ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అభ్యర్ధులు, వారి అనుచరులు ప్రభుత్వ కార్యాలయాలు, సూళ్లలో ప్రచారం సాగిస్తారు. అలాంటప్పుడు ఉద్యోగులు నేరుగా ప్రచారంలో పాల్గొన్నట్లు కాదా? యూనివర్సిటీలలో ఆడిటోరియంలలోనే సభలు నిర్వహిస్తూ ఓట్లు అడుగుతారు. పట్టణాలలో అనేక ఫంక్షన్ హాళ్లలలో అనేక సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తారు. ఆ సమయంలో ఉద్యోగులంతా అభ్యర్ధుల వద్దనే వుంటారు. ఉపాధ్యాయ సంఘాలు భహిరంగంగానే ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంటాయి. పట్టభద్రుల ఎన్నికల్లో ఉద్యోగ సంఘాలు పార్టీలకు మద్దతు ప్రకటిస్తాయి. అది తప్పు కానప్పుడు, ఉద్యోగులు వున్న ప్రదేశానికి వెళ్లి అభ్యర్ధులు ప్రచారం సాగిస్తే ఉద్యోగుల తప్పెలా అవుతుంది. దానికి వారు బాద్యులెలా అవుతారు. ప్రస్తుత కాలాల్లో ఉద్యోగుల విషయంలో గాని, ప్రైవేటు ఉద్యోగుల విషయంలో గాని ఎక్కడికక్కడ కాలనీలు వెలిశాయి. ఎన్జీవోస్ కాలనీ, టీచర్స్ కాలనీ, ఆర్టీసి కాలనీ, డాక్టర్స్ కాలనీ, లాయర్స్ కాలనీ అంటూ ఎక్కడిక్కడ కాలనీలున్నాయి. ఆ కాలనీలలో ఫంక్షన్ హాళ్లువున్నాయి. కమ్యూనిటీ భవనాలున్నాయి. అభ్యర్ధులు ఇంటింటికీ తిరిగే ఓపిక లేక, ఉద్యోగులను అక్కడికి పిలిపించుకొని, పని వేళల్లో కాకుండా సాయంత్రం వేళ, నాలుగు గోడ మధ్య నలుగురితో సమావేశం జరగడం నిజంగా తప్పేనా? ఎన్నికల సంఘం ఆదేశాలను అతిక్రమించినట్లేనా? అలా ఉద్యోగులున్న చోటకు అభ్యర్ధులు వెళ్లి ప్రచారం చేసినా, ఉద్యోగులదే బాధ్యత అన్న హెచ్చరికలు ఏమైనా వున్నాయా?

### నిజానికి ఉద్యోగి ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సభ్యుడై వుండొద్దు.

అసలు రాజకీయాలతో సంబంధాలు వుండకూడదు. సభ్యత్వాలు అసలే వుండకూడదు. మరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టికెట్లు ఎలా ఇస్తున్నారు. ఉద్యోగ సంఘాలన్నీ దేశంలో రాజకీయ పార్టీలకు అనుబంధంగా పనిచేస్తున్న సంగతి

**మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి**

ఎన్నికల సంఘానికి తెలియదా? ప్రభుత్వాలు మారినప్పుడల్లా తమ అనుకూల సంఘాల ఉద్యోగులకు పెద్ద పోస్టులు అందడం నిజం కాదా? వారికి అనుకూలంగా పనులు జరుగుతుండడం అబద్దమా? ఉద్యోగి అయినంత మాత్రానా ఆయన వ్యక్తిగత స్వేచ్ఛకు అర్హుడు కాదా? తాను ఎవరికి ఓటేస్తున్నానో చెప్పడం చెప్పడం తప్పు. ఎవరికైనా ఓటు వేయమయని చెప్పడం తప్పు. ఓటర్లను ఉద్యోగి ప్రభావితం చేస్తే తప్పు. కాని తాను చైతన్యం కావడం తప్పుకాదు. తమ హక్కులను కాపాడే అభ్యర్ధులెవరో తెలుసుకోవడం తప్పు కాదు. ఒక వేళ మీరు గెలిస్తే మా సమస్యలు తీర్చుతారా? అని అభ్యర్ధులను ఉద్యోగి అడడం అవసరం. ఎందకంటే వారికి వుండే సమస్యలు వారికి వుంటాయి. ఎన్నికల నిర్వహణ చేస్తున్నంత మాత్రానా, తర్వాత సమయంలో తాను ఎవరికి ఓటు వేయలో నిర్ణయం తీసుకోవడం తప్పెలా అవుతుంది. కాలనీలలోకి అభ్యర్ధులు ఇంటింటి ప్రచారం సాగించే సమయంలో అభ్యర్ధులకు ఉద్యోగులు ఎవరో, కాదో తెలియకపోవచ్చు. అంత మాత్రాన అభ్యర్ధి మీ ఇంటికి అభ్యర్ధి వచ్చాడని ఉద్యోగిని ప్రశ్నించే అధికారం ఎవరికైనా వుందా? ఇది కూడా అలాగే జరిగినట్లు లెక్క. ఎన్నికల సమయంలో నలుగురు ఉద్యోగులు ఒక చోట కలడం కూడా తప్పే అనుకున్నప్పుడు, ఎన్నికల సంఘం ఏర్పాటు చేసే ట్రైనింగ్ ప్రోగ్రాంలకు కూడా హజరౌతారు. ఉద్యోగులు ప్రచారం గురించి మాట్లాడాలనుకుంటే అక్కడ కూడా మాట్లాడుకుంటారు. ఈ మాత్రం అవగాహన లేకుండానే ఇవన్నీ జరిగిపోతున్నాయా? ఎన్నికల సంఘం ఉద్యోగుల విషయంలో విధించే శిక్షలు కఠినంగానే వుంటాయి. ఉద్యోగి పట్టుబట్టి ఓట్లు వేయిస్తే తప్పు. కాని తాను ఎవరికి ఓటు వేయాలో తెలుసుకునే సందర్భంలో ఇతర ఉద్యోగులతో కలిసి వుండడం తప్పా? కాదా? అన్నది ఉద్యోగ సంఘాలు కూడా చెప్పాలి. అభ్యర్ధి ఉద్యోగులను ఓట్లు అడగొద్దన్న నియమావళి కొత్తగా ఏదైనా తెచ్చారోతెలియాలి. ఇదీ ఉద్యోగ వర్గాలలో సాగుతున్న చర్చ.

- అభ్యర్ధి ప్రచారానికి వస్తే వద్దనకూడదు.
- ప్రతి చోట ఉద్యోగుల కాలనీలున్నాయి.
- ప్రచారంలో భాగంగా అభ్యర్ధి ఉద్యోగి ఇంటికి వెళ్లకూడదా?
- కాలనీలలో ప్రచారం చేయకూడదా?
- అభ్యర్ధులు వచ్చి చేసే ప్రచారంలో ఉద్యోగులు ఎలా బాధ్యులౌతారు?
- నలుగురు ఉద్యోగులతో కలిసి మాట్లాడడం ఉల్లంఘనౌతుందా?
- అది ఉద్యోగులకు శిక్షగా మారుతుందా?
- కాలనీలలో ఉద్యోగులకు ప్రచారం చేయడం తప్పెలా అవుతుంది.
- అభ్యర్ధితో ఉద్యోగులు కనిపించడం నేరమెలా అవుతుంది?
- టీచర్స్ ఎమ్మెల్సీలు ఎన్నికల ప్రచారంలో ఎవరిని ఓటడుగుతారు?
- అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు రాదా?
- పట్టభద్రుల ఎమ్మెల్సీలలో మెజారిటీ ఓట్లు ఉద్యోగులే...అప్పుడు ప్రచారం జరగదా?
- ఉద్యోగులు బహిరంగ ప్రదేశాలలో ప్రచారం పాల్గొనొద్దు.
- ఉద్యోగులు పార్టీల జెండాలు పట్టుకుంటే తప్పు!
- నాలుగు గోడల మధ్య కూడా ఉద్యోగులు వుండే అవకాశం లేదా?
- ఎన్నికల సంఘం తొందరపాటు నిర్ణయం కాదా?
- ఉద్యోగుల జీవితాలను బలిచేయడం కాదా?
- ఉద్యోగ సంఘాలు ఏం చేస్తున్నట్లు?
- ఉద్యోగ సంఘాల మౌనంలో ఆంతర్యమేమిటి?

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999